

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

బండారికి మద్దతుగా జోరుగా ప్రచారం



వివరాలు 8లో

కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిండు



వివరాలు 7లో

ముషీరాబాద్‌లో జోష్ నింపిన సీపీఐ(ఎం) బైక్ ర్యాలీ

- వందలాది నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీ
- బస్తీలు, కాలనీల్లో మార్మోగిన ఎర్రజెండా నినాదాలు
- కమ్యూనిస్టులను గెలిపించి.. అసెంబ్లీకి పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి







నవతెలంగాణ-సిటీబ్యూరో

ముషీరాబాద్‌లో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ జోష్ నింపింది. ఆపార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.దశరథ్ గెలుపును కాంక్షిస్తూ వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం సుందరయ్య కేంద్రం వద్ద బైక్ ర్యాలీని మాజీ పార్లమెంట్ సభ్యులు పి.మధు ప్రారంభించారు. కార్మిక, శ్రామిక ప్రజల సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్మి కులు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరా డుతున్న సీపీఐ (ఎం) ముషీరాబాద్ అభ్యర్థి ఎం.దశరథ్‌కు ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం దాదాపు 300 బైక్‌లతో ఎస్వీకే నుంచి బయలుదేరిన బైక్‌ర్యాలీ చిక్కడపల్లి, లైబ్రరీ, దోమలగూడ,

కబ్జాల మల్లారెడ్డి.. నీ కాలం చెల్లింది

- నువ్వు వచ్చాకే వక్ఫ్ బోర్డు సమస్య వచ్చింది
- అన్నం తినడం మానేసి భూములు తింటున్నావ్
- వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కరిస్తా
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్

వివరాలు 7లో

అవినీతి మల్లారెడ్డికి ఓటేస్తే ఆగమే..

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్
- కాంగ్రెస్‌లో యువకుల చేరిక



వివరాలు 7లో

ప్రజల సంక్షేమం కోసం పని చేసేది కాంగ్రెస్ పార్టీయే



- గత 10 ఏండ్లుగా ప్రజలను కేసీఆర్ వంచించాడు
- తెలంగాణ ప్రజల ఆకాంక్ష గౌరవించి కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది
- కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

నవతెలంగాణ - ముషీరాబాద్

గత పది ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను వం చించి మోసం చేశాడని దేశంలో అన్ని వర్గాలను , అన్ని కుల మతాల ప్రజల సం క్షేమం కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని కర్ణాటక రాష్ట్ర ముఖ్య మంత్రి సిద్ధ రామయ్య అన్నారు. ఆదివారం రాత్రి సమయం లోముషీరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బాగ్ లింగం పల్లిలో నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్ కు హాజరైన కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ సందర్భంగా మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ ప్రమేయం లేదు. పార్లమెంట్ లో ఆయనకు ఎంపీలు లేకపోయినా సోనియాగాంధీ ధైర్యం చేసి రాష్ట్రాన్ని ఇచ్చింది అని తెలిపారు.తెలంగాణ ప్రజల ఆకాంక్ష గౌరవించి కాంగ్రెస్ పార్టీ గౌరవించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నిరంకుశ పాలన మిగతాది 2లో

మాటలు.. మంటలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం
- ప్రత్యర్థి పార్టీలపై విమర్శల వెల్లువ
- ప్రతి విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం







నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మాటలు తూటాలై పేలుతూ మంటలు పుట్టిస్తున్నాయి. ప్రధాన పార్టీ లకు చెందిన అభ్యర్థులు, వారి మద్దతు దారులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో ప్రత్యర్థులపైమాటలదాడి ప్రారంభించారు. ముఖ్యంగా బీఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య ఈ తరహా 'వార్ ఆఫ్‌వర్డ్స్' ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి.

మేడ్చల్‌లో మల్లారెడ్డి వర్సెస్ వజ్రేష్ యాదవ్

మేడ్చల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యమాటల మంటలు రేగుతున్నాయి. భూ ముల కబ్జాల్లో ప్రస్తుతఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి కూరుకుపోయారని కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శలు ఎక్కు పెడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలో చెప్పుకో దగిన అభివద్ధి జరగలేదు అంటున్నారు. మరోవైపు గడిచిన ఐదేండ్లలో రూ.వందల కోట్లు తీసు కొచ్చి నియోజకవర్గాన్ని అభి వద్ధి చేశా నని బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి చెబు తున్నారు. సమస్య ఏదైనా సరే నేరుగా సీఎం,మంత్రి కేటీఆర్ దగ్గరికి వెళ్లి పరిష్కారమ య్యేలా చూస్తున్నానం టూ చెబుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏపని చేయాలన్నా ముందుగా జిల్లా, అక్కడి నుంచి హైదరాబాద్, ఆతర్వాతఢిల్లీకి వెళ్లే తప్ప సాధ్యం కాదని కౌంటర్ ఇస్తున్నారు.

మల్కాజిగిరిలో పోటా పోటీ..

మల్కాజిగిరి నియోజకవర్గంలో

మిగతాది 2లో

అన్ని వర్గాలను ఆదుకోవడమే కాంగ్రెస్ ముఖ్య లక్ష్యం





- ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్

నవతెలంగాణ - ముషీరాబాద్

అన్ని వర్గాలను ఆదుకోవడమే కాంగ్రెస్ ముఖ్య లక్ష్యం అని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కవాడిగూడ డివిజన్‌లోని చిత్రాల నగర్ ఉన్ని కోట ముగ్గు బస్తిసింగ్‌గాడికుంట ఎస్బిఐ కాలనీ కోదండరెడ్డినగర్ తదితర బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం పూర్తిగా హస్తం మాయం కాబోతుందన్నారు. ఎక్కడ చూసినా ప్రజల నోటి నుంచి కాంగ్రెస్ మాటేనని తెలి పారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల ప్రవాహంలో బీఆర్ఎస్, బీజేపీ కొట్టుకుపోక తప్పదని అన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిచి నియో జకవర్గం ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా నని హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో అనిల్ కుమార్ యాదవ్, డివి జన్ అధ్యక్షులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ కు మద్దతుగా ఆయన తనయుడు సికింద్రా బాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ దోమలగూడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ కె. శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఏవీ కాలేజీ, గగన్‌మహల్ రోడ్డు, జ్యోతినగర్, దేవిప్రసాద్‌బాగ్, పూల్‌బాగ్, ఇందిరా పార్క్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అంజన్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు ఆర్కే ప్రీతమ్ ముదిరాజ్, సుధాకర్, శ్రీదర్, శివ, లోకేశ్, రాజు, అమరేశ్వర్, విజయ్ సింగ్, తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ అరుణ జయేందర్ ప్రచారం

ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్‌యాదవ్‌కు మద్దతుగా గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్, అశోక్‌నగర్, సంజీవ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ అరుణ జయేందర్ బాబు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదిగిరి గౌడ్, జి.జగదీష్ బాబు, శంకర్ గౌడ్, అస్లాం, జయరామ్, శిసుకుమార్, సీనియర్ నాయకులు, ఆల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, బస్తీ మహిళలు తదితరులు ఉన్నారు.

మాటలు.. మంటలు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్-బీఆర్ ఎస్ అభ్యర్థుల మధ్య పోటాపోటీగా విమర్శల పర్వం సాగుతోంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున గెలుపొందిన మైనంపల్లి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి విమర్శిస్తున్నారు. క్యాంపు కార్యాలయం అడ్డాగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే మైనంపల్లి రాక్షస పాలన సాగిస్తున్నారని, భూదందాలు, అక్రమ కేసుల బనాయింపు తగ్గాలంటే కారు గుర్తుకు ఓటేయాలని మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ బరిలో ఉన్న ఇతర అభ్యర్థులు తమను గెలిపిస్తే ఏం చేస్తామో చెబుతూ ప్రచారంలో సాగిపోతున్నారు.

'కుత్బుల్లాపూర్'లో త్రిముఖ పోరు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో త్రిముఖ పోరు నెలకొంది. బీఆర్ఎస్ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద బరిలో ఉండగా, కాంగ్రెస్ నుంచి కొలను హనుమంత్‌రెడ్డి, బీజేపీ నుంచి కూన శ్రీశైలంగౌడ్ పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నుంచి సవాల్ ఎదురవుతోంది. గతంలో తాను చేసిన అభివద్ధి, అందించిన ప్రశాంత పాలనను చూసి ఓటేయ్యాలంటూ పరోక్షంగా సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను ఉద్దేశించి విమర్శలు ఎక్కు పెడుతున్నారు. ఇందుకు ఎమ్మెల్యే వివేకానంద కూడా దీటుగా సమాధానం ఇస్తున్నారు. తాను ఇక్కడే పుట్టానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెబుతున్నారు. ఎన్నికల్లో ఓడిపోతే నియోజకవర్గంలో కనిపించని నేతలు అవసరమా? అంటూ ప్రశ్ని స్తున్నారు.

కూకట్‌పల్లిలో చేసిందేమీ లేదట !

కూకట్‌పల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల కంటే వారి తరఫున ఎన్నికల బాధ్యతలు నిర్వర్తిస్తున్న నేతల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంటోంది. గడిచిన ఐదేండ్లలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివద్ధి ఏమీ లేదని కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ కామెంట్ చేస్తున్నారు. దీనికి ప్రతిగా ఐదేండ్లుగా ఇదే నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉంటూ అభివద్ధికి పాటుపడ్డానని, మీలాగా ఎన్నికలప్పుడే నియోజకవర్గానికి రాలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కౌంటర్ ఇస్తున్నారు.

'ఉప్పల్'లో విభిన్నం..

జిల్లాలోని మిగిలిన నాలుగు నియోజకవర్గాలతో పోల్చితే ఉప్పల్‌లో ప్రచారం భిన్నంగా సాగుతోంది. ఇక్కడ బీఆర్ఎస్ తరఫున బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నుంచి మందముల పరమేశ్వర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రచారం మొదలై 15 రోజులు దాటినా ఇంతవరకూ ఒకరిపై ఒకరు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు చేసుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వందల కోట్లతో నియోజకవర్గాన్ని అభివద్ధి చేసిందని, మరోసారి అవకావం ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇటు రాజకీయ వేదికలు, ప్రచారంతో పాటు సోషల్ మీడియాలోనూ జోరుగా ఇరు వర్గాల కౌంటర్లతో ఎన్నికల వేడి మంరింత రాజుకుంటోంది.

ప్రజల సంక్షేమం కోసం పని చేసేది కాంగ్రెస్ పార్టీయే

(మొదటిపేజీ తరువాయి)

చేపడుతూ గత 10 ఏళ్లుగా ప్రజలను కేసీఆర్ వంచించాడు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడు అని ధ్వజమెత్తారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దింపి ,కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలి అన్నారు.10 ఏళ్లుగా ముఖ్యమంత్రి ఉన్న కూడా ఎస్సి , ఎస్టీ , మహిళలు , రైతులకు , యువతకు ఎలాంటి న్యాయం చేయలేదు అని ఆగ్రహం



వ్యక్తం చేశారు.తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర 75 వేల కోట్లు.10 ఏళ్లలో కేసీఆర్ 5 లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పు చేశాడు.ఒక్కొక్కరి పై 95 వేల రూపాయల అప్పు చేశాడు అని తెలిపారు.దేశంలో అన్ని వర్గాలను , అన్ని కుల మతాల ప్రజల సంక్షేమం కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. పేద ప్రజలకు బిజెపి ఏనాడు అధికారం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

ముషీరాబాద్‌లో జోష్ నింపిన సీపీఐ(ఎం) బైక్ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

కవాడిగూడ, బోలక్‌పూర్, ముషీరాబాద్, రాంనగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు మీదుగా గోల్కొండ చౌరస్తాలోని సీపీఐ (ఎం) సిటీ కార్యాయలం వరకు కొనసాగింది. దాదాపు రెండు గంటలకుపైగా సాగిన ఈ ర్యాలీలో పార్టీ నాయ కులు, కార్యకర్తలతో పాటు మహిళలు, యువకులు, పిల్లలు పెద్దసంఖ్యలో పాల్గొని సక్సెస్ చేశారు. ర్యాలీలో ఎర్రజెండాలు చేతబూని.. పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో బస్తీల్లో కాలనీల్లో ఎర్రజెండా నినాదాలు మార్మోగాయి. కార్మిక వ్యతిరేక ప్రభుత్వం బీజేపీ అని, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ విధానాలు ఒక్కటే అని నినదించారు. ప్రజల శ్రేయస్సు కోరే కమ్యూనిస్టులను గెలిపించి.. అసెంబ్లీకి పం పించాలని బస్తీ, కాలనీ వాసులను విజ్ఞప్తి చేశారు. దారిపొడవునా ప్రజల నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థికి మంచి స్పందన



లభించింది. అదేవిధంగా ర్యాలీ కొనసాగిన దారిలో కనిపించిన మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ.. ప్రచారం కొనసాగించారు. 30న జరిగే ఎన్నికల్లో సుత్తి, కొడవలి గుర్తుకు ఓటు వేసి ముషీరాబాద్ అభ్యర్థి ఎం.దశరథ్‌ను గెలిపించాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో ముషీరాబాద్ నియోజకవర్గ సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.దశరథ్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు, వెంకటేష్, రాజన్న పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి
- తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి భారత రాజ్యాంగ దినో త్సవం సందర్భంగా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ ఆధ్వ ర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ పులిగరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.భారత దేశ రాజ్యాంగ నిర్మాతలు ఆనాటి ప్రపంచ దేశాల రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి 26 నవంబర్ 1949లో భారత రాజ్యాంగాన్ని అందించారు అని తెలిపారు.పౌరుల హక్కులను ప్రాధాన్యమిస్తూ బాధ్యతలను సూచించారు. ప్రత్యేకంగా అందరికీ సమాన విలువలు గల ఓటు హక్కు అని ఒక వజ్రాయుధం లాంటిదని తెలిపారు. రాజ్యాంగంలో ఆర్టికల్ త్రీ వల్ల తెలంగాణ రాష్ట్ర సహకారమైందని మెజారిటీ ప్రజలు ఆకాంక్షలను గౌరవించే విధంగా ఆర్టికల్-3 పొందుపరచడం జరిగిందన్నారు. ఇదే రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరిగితే రక్షించడానికి న్యాయవ్యవస్థ ఉన్నది అని తెలిపారు.

ముఠాగోపాల్‌కే పద్మశాలీల మద్దతు





నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠాగోపాల్ కే పద్మశాలీల మద్దతు వుంటుందని ముషీరాబాద్ పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు. ముషీరాబాద్ పద్మశాలీ సంఘం ఏకగ్రీవ తీర్మాణం చేసింది. ఈ మేరకు ముషీరాబాద్ పద్మ శాలీల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం భోలక్ పూర్ డివిజన్ లోని హెరిటేజ్ ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి సంఘం సీనియర్ నాయకులు సంగిశెట్టి జగదీశ్వరరావు అధ్యక్షత వహించగా, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్, ఎక్కాల నందు, యువ నాయకులు ముఠా జైసింహ, చిక్కాల దేవదాను పాల్గొన్నారు సంగిశెట్టి జగదీశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి టికెట్ ఇస్తానని మోసం చేశారన్నారు. ముషీరాబాద్ నియో జకవర్గంలో ఓటర్లు గెలుపు ఓటములను ప్రభావం చూపగల సత్తా పద్మశాలీ సామాజిక వర్గానికి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మమ్ములను మోసం చేసిందని నియోజకవర్గంలోని కవాడిగూడ, గాంధీనగర్,భోలక్పూర్, ముషీరాబాద్, రాం నగర్, అడిక్‌మెట్ డివిజన్ కు చెందిన పద్మశాలీ ఓటర్లంతా ముఠాగోపాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుం టామని హామీ ఇచ్చారు. ఈ సమ్మేళనంలో బింగి నవీన్, పున్నా సత్యనారాయణ, రమణ,కొండా శ్రీనివాస్ నేత, సహదేవ్, దోమల రాజు, బొట్టు శ్రీను, రోషం బాలు, భాస్కర్ నేత, బల్ల ప్రశాంత్, బోనం ఊర్మిళ, దీపిక బిల్ల పాల్గొన్నారు.

ముఠాగోపాల్ కు హారతి పట్టిన మహిళలు

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి పాదయాత్ర నిర్వహిస్తు న్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు నియోజకవర్గంలోని మహి ళలు పెద్ద ఎత్తున హారతి పట్టి ఘన స్వాగతం పలికారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

ఓటమి భయంతో దాడులు



నవతెలంగాణ - బంజారా హిల్స్

శనివారం ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి విజయాన్ని జీవించుకోలేక ఓటమి భయంతో తన కార్యాలయానికి మద్యం సేవించి వచ్చి తన మేనేజరు తన సన్నిహితుడు మహేష్ యాదవ్‌పై బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు తన కార్యాలయంలో చొరబడి గొడవకు నాంది పలికారని ఆమె ఆవేదన వ్యక్త చేశారు. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. విజయ రెడ్డికి మద్దతుగా ప్రచారానికి హాజరైన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీతా డిసోజ తో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని సింగాడకుంట కాంగ్రెస్ పబ్లిక్ మీటింగ్ మహిళ నుద్దేశించి ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన ఆమె మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రం పరిపాలన సౌభాగ్యం పురుషులతో సమానమైన హక్కును కాంగ్రెస్ పార్టీ కల్పించిం దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

హైదరాబాద్ నగరానికి ప్రపంచస్థాయి లో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభ్యత్వానిదేనని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి సనత్ నగర్ లోని సివిటాస్ అపార్టుమెంట్ వాసులతో, సాయిబాబా నగర్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావం సమయంలో వివిధ వర్గాల ప్రజలలో అనేక అనుమానాలు ఉండేవని, రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఆ అనుమానాలు, భయాలు తొలగిపో యాయని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగరంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రముఖ నగరాలలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. రోడ్ల అభివృద్ధి, నూతనంగా ఫ్లై ఓవర్‌లు, అండర్ పాస్‌లను నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చడం జరిగిందన్నారు. ఐటీ రంగం కూడా ఎంతో అభివృద్ధి సాధించిందని, తద్వారా లక్షలాది మంది ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని కోరారు. ఈ సమా వేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, సివిటాస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, అశోక్, సాయిబాబా నగర్ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, అర్జున్ గౌడ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్క్‌లను అభివృద్ధి చేశాం..
వాకర్స్‌కు సౌకర్యాలు కల్పించాం

తెలంగాణ ప్రభుత్వం తర్వాత పార్క్ లను ఎంతో అభివృద్ధి చేశామని, వాకర్స్‌కు అన్ని సౌకర్యాలు కల్పించామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఉదయం సనత్ నగర్ లోని కేఎల్ఎన్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ లలో వాకర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించారు. పార్క్ లలో పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకర మైన వాతావరణం, సౌకర్యాలు కల్పించడం వంటి అభివృద్ధి పనులతో పార్క్‌లకు వచ్చే వారి సంఖ్య పెరిగిందని చెప్పారు. కేఎల్ఎన్ పార్క్ లో పాత్ వే ల నిర్మాణం, చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా యోగా సాధకుల కోసం షెడ్డును కూడా నిర్మించామని వివరించారు. సనత్ నగర్ డివిజన్ లో కూడా అనేక ప్రజా సమస్యలను పరిష్కరించామన్నారు. మంత్రి వెంట సనత్ నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, పార్క్ అధ్యక్షులు రమేష్ గౌడ్, రవీందర్ గౌడ్, ఖలీల్, శ్రీనివాస్, సురేష్ గౌడ్, యోగా గురువు కృష్ణ, శేషగిరి, లలితా చౌహాన్, సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

బీసీలను గెలిపించండి

- పార్టీలకతీతంగా రెడ్డి, వెలమలను ఓడించండి
- తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మెన్ ప్రొ. గాలివినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

పార్టీలకతీతంగా తమ జనాభా కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేస్తున్న రెడ్డి, వెలమలను ఓడించండి ఆ సీట్లలో పోటీ చేసే బీసీలను గెలిపించండి 2023లోనే బీసీ ముఖ్యమంత్రిని సాధిద్దాం అనే నినాదంతో బీసీలంతా ఐక్యంగా పనిచేయాలని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం తార్నాక లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బర్రెలక్క కు ఉన్న సోయి బీసీలకుంటే బీసీలు ఏనాడో ముఖ్యమంత్రి సాధించేవారని కనీసం ఈ ఎన్నికలోనైనా బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించి బీసీ ముఖ్యమంత్రిని సాధించాలని బీసీ సంఘాలకు, బీసీ విద్యార్థి, మేధావులకు బీసీ మహిళ కార్మిక కర్షక సంఘాలను కోరారు. కన్వీనర్ సీనియర్ తెలంగాణ హై కోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్‌లోను ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ముఖ్యమంత్రి కాకపోవడా నికి బీసీల అనైక్యత కారణమని కనీసం ఈ ఎన్నికల్లోనైనా ఐక్యంగా బీసీలకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేర్‌పల్లి నాగేశ్వరరావు, నంది కంటి సాయికుమార్, అర్జున్ యాదవ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఓటరు మహాశయ నీ ఓటు విలువ తెలుసుకో
ఆర్ట్ ఫర్ డెమోక్రసీ..



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఓ ఓటరు మహాశయ నీ ఓటు విలువను తెలుసుకో అంటూ ఆర్ట్ ఫర్ డెమోక్రసీ సంఘ సభ్యులు సమాజానికి తమ వంతు సేవ చేయాలని తపనతో రాజ్యాంగ రచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సామాజీగూడ ప్రెస్‌కబ్లో ప్రత్యేక చిత్రాలను గీసి ఓటు విలువను తెలియజేశారు. సభ్యులు అక్బర్,అవినాష్, చిత్ర, మృత్యుంజయ, నర్సింగ్, నివాస్, పిఎస్ చారి, రాకేష్, శంకర్, శుభాని, సురేందర్, వెంకటేష్, వెంకట్, సంఘ ప్రధాన సభ్యులు రామన్ రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని తపనతో ప్రజలకు అవగాహన కల్పించడానికి ఓటు విలువను తెలియజేయడానికి రాజ్యాంగ రచన దినోత్సవం పురస్కరించుకుని సోమాజీగూడ ప్రెస్‌కబ్లో తాము చిత్రలేఖనం చేశామని తెలిపారు. ఓటు నమ్ముకుని భవిష్యత్తును ప్రమాదంలో వేయొద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకుని ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

అమరవీరుల స్తూపం వద్ద రీత్ పెరేడ్ నిర్వహించిన క్యాడర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

75 ఎన్‌సీసీ దినోత్సవం పురస్కరించుకుని, తెలంగాణ డైరెక్టరేట్ 1 ఈఎంఈ యూనిట్ కమాండెంట్ కల్నల్ పీయూష్ శ్రీవాస్తవతో కలిసి సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో రీత్ పరేడను నిర్వహించారు. అమర వీరుల స్మారక స్థూపం వద్ద నిర్వహించిన అనంతరం క్యాడర్ ప్రతి నిధులు మాట్లాడుతూ భారతదేశంలో శాంతి నెలకొన డానికి ఏకైక కారణ మైన గొప్ప సైనికుల పోరాటాన్ని, కృషిని గౌరవించడం మన బాధ్యత అన్నారు. ప్రతి సంవత్సరం ఈ పెరేడ్ ఇక్కడ నిర్వహిస్తారన్నారు.

ఓయూలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నవ తెలంగాణ-ఓయూ

భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఆదివారం ఓయూలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తీగల శివ కుమార్ ఓయూ పరిశోధక విద్యార్థి నాయకుడు భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కల్గిన భారత్ అవతరించినది. భారత రాజ్యంగం ఒక మనిషికి ఓకే ఓటు హక్కుని ఇచ్చి దేశ పౌరులకు సమానత్వం హక్కుని కల్గింది. ఆర్టికిల్ 32 ద్వార ఒక పౌరుడు తన ప్రాథమిక హక్కులకు భంగం కల్గితే నేరుగా సుప్రీంకోర్టు కి వెళ్ళే హక్కులను రాజ్యాంగం కల్పించాలి, ఆర్టికల్ 17 ద్వారా అంటరాని తనం నిషేదం విధించింది. మహిళాకు సమన హక్కులను భారత రాజ్యాంగ కల్పించింది, భారత రాజ్యాంగ, పీఠిక పొందు పర్చిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం, లౌకికత్వం నీ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పాటించాలని భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తీగల శివ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి నాయకులు నెమ్మది నాగరాజు, ప్రభాకర్ శోభన్,గడ్డం ప్రవీణ్, మహేష్ ,సురేష్, గణేష్, నాగరాజు, నగేష్, పాల్గొన్నారు.

ఇంటింటికి ఆదం పాదయాత్ర



నవతెలంగాణ-ఓయూ

బౌద్ధ నగర్ డివిజన్‌లో సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఆదివారం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర అంబర్ నగర్, అశోక్ నగర్, సంజీవపురం, మీదుగా సాగింది. సంతోష్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్‌ను నిర్వీర్యం చేసిన పద్మరావు కు మూడవ సారి ఓట్లు అడిగే హక్కు కోల్పోయరన్నారు. కుమారుల అభివృద్ధి తప్ప సికింద్రాబాద్ అభివృద్ధి పై ఆయనకు చిత్తశుద్ధిలేదన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు స్థానికులకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. పలువురు స్థానిక మహిళలైన తమ సమస్యలు పరిష్కరించాలని గోడు వెళ్లబోసుకున్నారు. పాదయాత్రలో మాజీ కార్పొరేటర్ ఆదామ్ ఉమాదేవి తో పాటు, సీపీఐ నేత కంపెల్లిశ్రీనివాస్, కొండల్ వెంకటేశ్వర్ రావు, కార్యకర్తలు, ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మహేష్, హరి, కిరణ్, చలం, బాబు, చందు, ప్రేమ్, రజిత, భారతమ్మ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లతో బీసీలకూ అన్యాయం

- తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్



నవతెలంగాణ-బంజారా హిల్స్

బీఆర్ఎస్, బీజేపీలు బీసీ లకు అన్యాయం చేశాయని బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షుడు కె.మురళి మనోహర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ప్రధాన కార్యదర్శి దేవళ్ల సమ్మయ్యతో కలసి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ బీసీలకు చేసిందేమీ లేదన్నారు. బడ్జెట్‌లోనూ అన్యాయం చేశారని, బీసీలకు కేటాయించిన 40 శాతం నిధులను కూడా ఖర్చు చేయలేదన్నారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బీసీలు బీజేపీకి మద్దతు తెలపాలనడం సిగ్గు చేటన్నారు. బీసీ ప్రధానిగా ఉండి బీసీలకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో బీసీ ముఖ్యమంత్రి అనడం నమ్మశక్యం కాదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, వారికి మద్దతుగా ఉన్న ఎంఐఎంలను ఓడిస్తామనీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉప అధ్యక్షులు నరేంద్ర బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ చారి,పి సందీప్ రాజ్ తదితరాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

ఓయూలో టీఎస్ ఎన్నికల పరీక్ష పత్రం లీక్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఓయూ డా.బి.ఆర్.అంబేద్కర్ లైబ్రరీలో వినూత్న నిరసన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఎన్నికల పత్రం లీక్ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, హైదరాబాద్ అధ్యక్షులు అభిజిత్ యాదవ్ పాల్గొని తెలంగాణ ఎన్నికల పరీక్ష పత్రం లీక్ చేశారు. టీఎస్పీఎస్సీ నిర్వహించే పరీక్షల పత్రాల లీక్‌పై వినూత్న నిరసన నిర్వహించారు. ఓయూ లైబ్రరీలో పరీక్ష పత్రాలను పంపిణీ చేసీ రేపు ఎగ్జామ్‌కి ప్రీపేర్ అవ్వాలని చెప్పిన బల్మూరి వెంకట్ కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పనితీరు అనే అంశంపై రూపొందించిన ప్రశ్నా



పత్రం ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షుడు,మేడ శ్రీను, క్రాంతి నాయక్, వికాస్, ప్రకాష్, ప్రశాంత్, పవన్, మణికంఠ గౌడ్, ఓయూ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్ బోరబండ డివిజన్‌లోని సాయిబాబా నగర్‌లో ఆదివారం పాదయాత్ర, ప్రచారరథంపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాగంటి గోపీనాథ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం పనితీరు, డివిజన్‌లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, కరపత్రాలు పంచుతూ మాగంటి గోపీనాథ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ సింహ, కృష్ణమోహన్, కరీం, శ్రీనివాస్, రజ్వీ రెడ్డి, వినోద్, సీతారామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సును కాంక్షించే నేతలను ఎన్నుకోండి

- తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రజా శ్రేయస్సును కాంక్షించే నేతలను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ తరపున మల్కాజ్‌గిరి, వర్ధన్నపేట అభ్యర్థులు కే.పద్మజ, అడ్వకేట్ బిక్షపతి మాట్లాడారు. రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యం ముసుగులో జరిగే అవినీతి అక్రమాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తును నిర్దేశించే ఓటును ఆలోచించి వేయాలని కోరారు. ఓబిసి ఉద్యోగస్తులకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల తరహాలో పదోన్నతుల్లో సైతం పదోన్నతులు కల్పించడం, మహిళలకు రాజకీయాల్లో 50% రిజర్వేషన్లు, కులాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని మొత్తం 12 అంశాలతో ప్రత్యేక మేనిఫెస్టో ను ప్రజల ముందు ఉంచి ఎన్నికల బరిలో నిలిచినట్లు చెప్పారు. తమ పార్టీ నుంచి మల్కాజ్‌గిరి, వర్ధన్నపేట, హుస్నాబాద్, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, చొప్పదండి నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సుభిక్ష పాలన కెసిఆర్‌తోనే సాధ్యం

- తెలంగాణ ఉద్యమకారుడు సుప్రీం కోర్టు న్యాయవాది కె.ఎస్ క్రిష్ణ

నవతెలంగాణ-బంజారా హిల్స్

సుభిక్షమైన పాలన రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని జమ్మూకాశ్మీర్ నేషనల్ ప్యాంథర్స్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు - తెలంగాణ ఉద్యమకారుడు సుప్రీం కోర్ట్ న్యాయవాది కె.ఎస్ క్రిష్ణ అన్నారు. ఈ మేరకు ఆదివారం సోమజిగూడా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో ప్రగతికి పరుగులు పెటిస్తున్న కేసీఆర్‌కు మేము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లుతూ తెలంగాణలోని ప్రతి పౌరుడు అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడోసారి గెలిపిస్తూ హ్యాట్రిక్ సీఎంగా కేసీఆరే ఉండాలనీ ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తున్నాయి కాబట్టే ఎన్నికల్లో పోటీ చేసే ప్రతిపక్షాలు సైతం వాటిని అమలు చేస్తామని మేనిఫెస్టోలో సైతం ప్రకటిస్తున్నాయన్నారు. ఇదంతా కేసీఆర్ ఘనత రాష్ట్రం సుభిక్షంగా శాంతియుతంగా అభివృద్ధి పథంలో కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



ముఖ్యంగా 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మీ లాంటి ఎన్నో పథకాలు అలాగే ఉద్యమ సమయంలో కేసీఆర్ అనే వ్యక్తి లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదనీ గల్లీ నాయకులతోనే లొల్లి ఉండాలి గాని ఢిల్లీ నాయకులతో మనకెందుకని ప్రతిదానికి ఢిల్లీ వెళ్లి మన కష్టాలు చెప్పలేము వారు తీర్చలేరు ఒక్కసారి ఆలోచించి నిర్ణయం తీసుకొని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్స్ ఎన్. సి. హెచ్ శ్రీధర్ , డా.వరదరాజ్ , ప్రేమ్ యాదవ్ , లక్ష్మీ కాంత్ , శ్రీమాన్ , సహదేవ్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తిక మాస వనభోజనంలో పాల్గొన్న మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



మధురానగర్‌లో కార్తీక వన భోజన మహోత్సవం-శివపార్వతుల కళ్యాణం, సత్య నారాయణస్వామి వ్రతం, కార్యక్రమంలో కాలనీ వాసులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ శ్రీ నగర్ కాలనీ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నగర్, ఇంజనీర్స్ కాలనీ పార్క్ లో కార్తీక మాస వన భోజన మహోత్సవంలో పాల్గొనారు. ఉత్స వాల్లో భాగంగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి కాలనీ వాసులతో ముట్టించారు. అనంతరం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నం వడ్డించారు. కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రామినేని శ్రీనివాసరావు, డి నాగేశ్వర్ రావు, నరసింహ రావు, రాంబాబు, శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు అప్పుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థులను ఆశీర్వదించండి

నవతెలంగాణ-బంజారా హిల్స్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు వివిధ నియోజకవర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన అభ్యరులను ఆశీర్వదించి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని ఎల్బీనగర్, మహేశ్వరంల నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న సూర్య ప్రకాశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఆర్ఐ స్నేహితుడు బ్రహ్మచారి సురేష్ కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే దేశంలో నోటు ముందు ప్రజాస్వామ్యం అవహేళన పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చైతన్యవంతమైన ప్రాంతంగా పేరొందిన తెలంగాణలో అతి తక్కువ ఆదాయం కలిగి ఉండి ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటును వినియోగించుకుంటే గెలిచిన నేతను నిలదీసే అధికారం సైతం ఉంటుందన్న విషయాన్ని మరవద్దని తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

పద్మారావుకు మజ్లిస్ నేతల ఏకగ్రీవ మద్దతు

నవతెలంగాణ- ఓయూ

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌కు సికింద్రాబాద్ నియోజకవర్గ మజ్లిస్ పార్టీ నేతలు మద్దతు తెలిపారు. చిలకలగూడ, వారసిగూడ, మహమ్మద్ గూడా, లాలాగూడ ప్రాంతాలకు చెందిన మజ్లిస్ పార్టీ నేతలు సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం పద్మారావు గౌడ్‌తో సమావేశమై ఈ మేరకు తమ నిర్ణయాన్ని ప్రకటించారు. సికింద్రాబాద్ లో ముస్లీంల సంక్షేమానికి తాము కల్పించిన ప్రాముఖ్యతను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా వారికీ వివరించారు. వారికీ కృత్ఙతలు తెలిపారు.

క్రైస్తవుల సంక్షేమానికి నిరంతర కృషి

సికింద్రాబాద్‌లోని వివిధ చర్చీలను డిప్యూటీ స్పీకర్, అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. మెట్టుగూడలోని సెయింట్ మార్క్స్ చర్చ్ లో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్‌ను పాస్టర్‌లు ఆశీర్వదించారు. అనంతరం చర్చి వెలుపల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసినట్లు తెలిపారు. సెయింట్ మార్క్స్ చర్చ్ పునర్నిర్మాణం లో పద్మారావు గౌడ్ కీలక పాత్ర నిర్వహించారని చర్చ్ పాలక మండలి ప్రతినిధి మోజెస్ ప్రశంశించారు. కార్యకరమంలో కార్పొరేటర్ రాసురి సునీత, యువ్ నేత కిషోర్ కుమార్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు. వివిధ చర్చీల వద్ద కార్పొరేటర్లు, బీ ఆర్ ఎస్ నేతలు ప్రార్ధనలలో పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్‌కు స్కూల్ నిర్వాహకుల మద్దతు



సికింద్రాబాద్‌లోని అన్ని ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులు డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు ఎన్నికల్లో తమ బేషరతు మద్దతు ప్రకటించారు. తెలంగాణా రాష్ట్ర గుర్తింపు పొందిన విద్యా సంస్థల యాజమాన్యాల సంఘం (టీఆర్ఎస్ ఎంఏ) ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో పద్మారావు గౌడ్ కు తమ సంఘం పక్షాన మద్దతు తెలుపుతూ లేఖను అందించారు. గత పదేళ్ళ కాలంలో సికింద్రాబాద్ లో విద్య సంస్థల యాజమాన్యాలకు పద్మారావు గౌడ్ తన వంతు సహకారం అందించారని సంఘం అధ్యక్షుడు మంచాల రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ.ప్రకాశ్ తెలిపారు. సంఘం నేతలు గుప్తా, మురళీధర్, మదన్ మోహన్, పాల్గొన్నారు.

విశ్వకర్మ ఐక్యత సంఘం మద్దతు

బీఆర్ ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు శ్రీ విశ్వకర్మ ఐక్యతా సంఘం మద్దతు తెలిపింది. సంఘం ఉపాధ్యక్షుడు గన్నోజు నాగరాజు ఆధ్వర్యంలో సంఘం నేతలు పద్మారావు గౌడ్‌ను కలిసి తమ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని అందించారు. వారికీ పద్మారావు గౌడ్ కృత్ఙతలు తెలిపారు. విశ్వకర్మ కులస్తుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.

హక్కుదారుల మద్దతు

చిలకలగుడ చారిత్రాత్మక కట్ట మైసమ్మ దేవాలయం హక్కుదారుల సంఘం నేతలు తీగుల్ల పద్మారావు గౌడ్ ను కలిసి తమ మద్దతు లేఖను అందించారు. బోనాలు వేడుకలను ఘనంగా నిర్వహించే సంప్రదాయం ప్రవేశపెట్టడంతో పాటు హక్కుదారులకు బాసటగా నిలిచిన పద్మారావు గౌడ్ విజయానికి పాటు పడతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు పాపయ్య, మల్లేష్, ఆంజనేయులు, గరికపోగుల శేఖర్ పాల్గొన్నారు.

యాదవుల మద్దతు

అఖిల భారత యాదవ మహా సభ తార్నాక శాఖ ప్రతినిధుల బృందం బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ తో సమావేశమైంది. తమ సంఘం పక్షాన బేషరతుగా ఏకగ్రీవ మద్దతునిస్తున్నట్లు నేతలు అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నేతలు శ్రీనివాస్ యాదవ్, మురళి యాదవ్ తదితరులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో భారీ అధిక్యతతో పద్మారావు గౌడ్ విజయం సాధిస్తారని వారు ఆకాంక్షించారు. తనకు మద్దతు తెలిపిన యాదవ్ సంఘం నేతలకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా కృత్ఙతలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

5

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన కేసీఆర్

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆదివారం కూకట్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి, ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామమైన కూకట్‌పల్లినీ నేడు అన్ని రకాలుగా, ఎటువంటి సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దానని తెలిపారు. అంతేకాకుండా పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో, తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపారని అన్నారు. నేడు శాంతిభద్రతలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ మారిందని పేర్కొన్నారు. ఈ నెల 30 వ తారీకు జరిగే ఎన్నికల్లో, కారు గుర్తుపై ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఎన్నుకుందామని, అదే విధంగా తనను ఈ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూన అమ్రీష్ గౌడ్, దేశాల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రవాణా కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం



- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

లక్షల జనాభా ఉన్న ప్రాంతం అయినా ప్రజా రవాణా కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతీనగర్ నుంచి హైటెక్ వెళ్లే రహదారి వెడల్పు పనులంటూ మార్కింగ్ చేసి 9 ఏండ్లయినా పూర్తి కాలేదన్నారు. కూకట్ పల్లిలో తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. చెరువుల కబ్జాలను అరికట్టడంలో కూడా ప్రభుత్వాలు ఉదాసీనత ప్రదర్శించాయన్నారు. గతంలో ఉన్న పార్కులు మింగేసావా మాధవరం కృష్ణారావు అని ప్రశ్నించారు. ఉద్యానవనాలంటూ విడుదలయ్యే నిధులు పూర్తిగా దారి మళ్లించి ఆ నిధులు నీ ఇంట్లోకి వచ్చేలా చేసుకున్నావ్ ఇంక నువ్వు చేసిన అభివృద్ధి ఎక్కడ అన్నారు. పబ్లిక్ టాయిలెట్లంటూ క్రియాస్కుల ఏర్పాటు, నిర్వహణ ఖర్చులు పూర్తిగా గుత్తేదారుల జేబుల్లోకి వెళ్తుంటే నువ్వేం చేశావన్నారు. రాజీవ్ గాంధీ నగర్, సఫ్దార్ నగర్ వంటి ప్రాంతాల్లో వర్షాకాలం బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వరద ముంపు సమస్య స్థానికులను తీవ్రంగా వేదిస్తోందన్నారు.

కేపీహెచ్‌బీ : ఓల్డ్ బోయిన్ పల్లిలో యాభై లక్షల రూపాయలతో మోడల్ మార్కెట్ ఇంత వరకు ఆరంభానికి నోచుకోలేదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హాస్మత్ పేట్‌లో పీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి అద్వర్యంలో మైనారిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కర్నాటక రాష్టం రోడ్డు రవాణా శాఖ మంత్రి వర్యులు జమీర్ అహ్మద్ ఖాన్, శివాజీ నగర్ ఎమ్మెల్యే రిజ్వాన్ అహ్మద్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఓల్డ్ బోయినపల్లి డివిజన్ హస్మత్ పెట్ బోయిన్ చెరువు అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఇదిగో అదిగో అని చెప్పి ఊరిస్తూ వచ్చావు. ఇంక నువ్వు చేసేది ఎప్పుడు? ఎక్కడ నీ అభివృద్ధి? అని ప్రశ్నించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకులకు ఆ మోడల్ మార్కెట్ అసాంఘిక కార్యక్రమాలకి అడ్డాగా మారిందన్నారు. ఇప్పటికీ అంజయ్య నగర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఓటు హక్కు లేదని పాఠశాల వసతులను పట్టించుకోవా అని అన్నారు. ఒక శిలాఫలకం వేస్తావు వెళ్లిపోతావు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ఇంతేనా అని అన్నారు.



కేపీహెచ్‌బీ : కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ పరిధిలో పలుచోట్ల పాదయాత్రతో ఇంటింటికి ఓటు వేయాలని కోరారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రచారంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132-జీడిమెట్ల డివిజన్ పరిధిలో ఆదివారం ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని కలిసిన తెలంగాణ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేశామని తెలిపారు. ముచ్చటగా మూడోసారి ప్రభుత్వము ఏర్పాటుచేసుకుని పరిష్కరించకుందామన్నారు. సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అద్యక్షులు తమ్మ వెంకటేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సీగు హేమ సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి చిప్పల రామకృష్ణ, కోశాధికారి రాంబుడ్డి శాంతారావు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే జనరంజక పాలన



- **మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్‌తోనే జనరంజక పాలన సాధ్యమని ఆ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి, మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి బీహెచ్ఈఎల్ క్వార్టర్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాలనీ వాసులను కోరారు. అభివృద్ధి, సంక్షేమం అంటే కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వ పాలనతోనే సాధ్యమని చెప్పారు. దళిత బంధు, రైతుబంధు, బీసీ బంధు, రైతుభీమా, మైనార్టీ బంధు తదితర పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అందచేస్తుందని ఆయన తెలిపారు. ఇక ముందు కూడా మరెన్నో సంక్షేమ పథకాలను అందించేందుకు'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో రామాంజనేయ నగర్ అన్నపూర్ణ సొసైటీ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మర్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధిరాములు, పరమేష్, ప్రేమ్ కుమార్, రాజేష్, సుధాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరింత విజయవంతంగా అమలు చేయడం కోసం ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం మౌలాలి ఈస్ట్ మారుతీ నగర్‌లో బీజేపీ పార్టీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో... వారికి, మర్రి రాజశేఖర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం హయంలో అమలు జరిగిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై అనేది మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. వీరంతా పార్టీకి మద్దతు ఇచ్చి, తనను గెలుపుకు సహకరిస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



బాచుపల్లి హిల్ కౌంటీ వాసులతో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులతో కలిసి 20వ డివిజన్ బాచుపల్లి హిల్ కౌంటీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్‌తో కలిసి హిల్ కౌంటీ విల్లాస్, హిల్ కౌంటీ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే మన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కార్పొరేషన్ అభివృద్ధి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా హిల్ కౌంటీలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మేయర్, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో చేపట్టిన పనులను(నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి వాటర్ ట్యాంక్ పెర్మిషన్, కలెక్టర్ ఉత్తర్వులతో శ్మశాన వాటిక మార్పును అసోసియేషన్‌కు అందజేశారు. ఈమేరకు స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు,నివాసులు మరియు సభ్యులు ఏకగ్రీవంగా తమ మద్దతు కేపీ వివేకానంద్ గారికే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిట్ల దివాకర్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, ఎన్ఎంసి మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, స్థానిక డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కోలన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో..



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట ప్రగతినగర్ వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి గారు రోడ్ షో ను ప్రారంభించారు. కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన రోడ్ షో ప్రగతి నగర్, ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, మధురా నగర్, ప్రశాంతి హిల్స్, సైదప్ప బస్తీ మీదుగా ఆర్జికె, రాజధాని స్కూల్, బండారి లేఔట్, రెడ్డి అవెన్యూ, పుష్పక్ రోడ్డు, ఈశ్వర్ విల్లాస్, భవ్యాస్, నిజాంపేట కమాన్, సెట్విన్ కాలనీ, ఫేస్ 3, ఫేస్ 2, బాలాజీ హిల్స్, కేటీఆర్ కాలనీ, బాలాజీ నగర్, తిరుమల నగర్, శ్రీనివాస్ కాలనీ, వినాయక నగర్, కేసు ఫేస్ 1, బాలాజీ కాలనీ, వెంకట్రాయ నగర్, సిరి ఎంక్లేవ్, నారాయణరెడ్డి కాలనీ, చైతన్య కాలేజీ గుండా టెంపుల్ బస్ స్టాప్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

కాపు కులస్తులకు అండగా ఉంటా



● మాజీఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని కాపు కులస్తులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కార్తిక మాసం పురస్కరించుకొని ఆదివారం చింతల్ డివిజన్ పరిధి హెచ్ఎంటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ఆవరణలో కుత్బుల్లాపూర్ కాపు సేవా సమితి అధ్యక్షులు సత్తి ఏసుబాబు ఆధ్వర్యంలో అపెక్స్ కమిటీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనతోపాటు సుప్రీంకోర్టు అడ్వకేట్, యూత్ ఐకాన్ దిలీప్ సుంకరి, కాపు సంఘం సౌత్ ఇండియా అధ్యక్షులు దాసరి రాము, కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్, జబర్దస్త్ కామెడీ షో ఆర్టిస్టులు అశోక్, బాబిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాపు కులస్తుల సంఘ భవనం కోసం స్థలం కేటాయించడం జరిగిందని భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా తాను బీజేపీ నుంచి బరిలో ఉన్నానని ఈనెల 30 న జరగబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాపు కులస్తులకు శిరస్సువంచి అభ్యర్థించారు. సుప్రీంకోర్టు అడ్వకేట్, యూత్ ఐకాన్ దిలీప్ సుంకరి మాట్లాడుతూ కాపు కులస్తులు (తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్) తెలుగు రాష్ట్రాలలో సంఘటితంగా ఉండాలని వర్గ విభేదాలకు తావు లేకుండా సమాజంలో ప్రత్యేక స్థానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి వనభోజన కార్యక్రమాలు ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్.సీఎంగా చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి నందగిరి సతీష్, కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.వి.బాబు, ఆంధ్ర బ్యాంక్ మాజీ డైరెక్టర్ పరసా పరమేశ్వరరావు, అపెక్స్ కమిటీ సభ్యులు సత్తి ఏసుబాబు, పి.దుర్గారావు, గౌరీశెట్టి శివఈశ్వర్ రావు, కుప్పాల మధు పాల్గొన్నారు.

కట్టుబడి పనిచేసే నాయకుడు సీఎం కేసీఆర్



● ఏపీ. బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మాటకు కట్టుబడి పని చేసే మహా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని (విశ్రాంత ఐఏఎస్ అధికారి) ఆంధ్ర ప్రదేశ్ బీఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్ లో కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి ఆయనతోపాటు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంబిపూర్ రాజు, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ కాపు సంఘం సలహాదారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెస్ వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం కృషి చేసిన ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. మనకోసం, మన సంక్షేమం కోసం గులాబీ బాస్ కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసుకోవాలని తెలిపారు. సంపూర్ణ మద్దతుతో ఐక్యతను చాటుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఈ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కేపి. వివేకానంద్ ను మూడవ నంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌లు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మన, తమ బేధం లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని కాపు సంక్షేమ భవనం కోసం గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ లో 2 వేల చదరపు గజాల స్థలం కేటాయించామన్నారు. అనంతరం కాపు సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ అనునిత్యం మాతో ఉంటూ మా సంక్షేమం కోసం కృషి చేసే బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే కేపి.వివేకానంద్ కే మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు రావుల శేషగిరి, జగన్, కాపు సంక్షేమ సంఘం నాయకులు హెచ్ఎంటి సుబ్బారావు, డేగల కృష్ణమూర్తి, గొలిశెట్టి కృష్ణమూర్తి, పుప్పాల మల్లికార్జున్, మూర్తి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు అభివృద్ధికే పట్టాం కట్టాలి



● కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేవలం నాలుగు రోజులు మాత్రమే ఎన్నికలకు సమయం ఉందని, ప్రతి ఒక్కరు అభివృద్ధికే పట్టం కట్టాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా ఆయన సతీమణి లక్ష్మీబాయి, డివిజన్‌లోని 6, 9 ఫేస్‌లు, వసంత్ నగర్‌లోని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి బ్యాలెట్ నెంబరు 2 సంఖ్య పై ఓటు వేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తిరిగి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. అనంతరం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ జరిగిన అభివృద్ధి కండ్ల ముందు కనబడుతుందని తిరిగి కులాల కమ్ములాటలతో పబ్బం గడుపుకునే పార్టీలకు కాకుండా అందరినీ సమదృష్టిగా చూసే బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ప్రాంతాలకు అతీతంగా కులాలకు అతీతంగా అందరిని సమానంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చూశారని కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన పలు డివిజన్‌లో రెడ్డి సామాజిక నాయకులు కటిక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంనికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి ప్రాంతంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా అండదండగా ఉండే స్థానికంగా ఉండే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన రెడ్డి సామాజిక వారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.



గాంధీ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, సాయి నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేండ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు అరెకపూడి గాంధీ అని అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో సుమారు 100 కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్‌లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగు నీటి సౌకర్యం, డ్రయినేజీలు, వరద నీటి కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. అభివృద్ధికి పాటుపడే గాంధీ కే మరోమారు ఓటు వేసి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఆశీర్వదిద్దాం.. సంక్షేమాన్ని ఆశిద్దాం

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్‌ను ఆశీర్వదిద్దామని ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌లు అన్నారు. శనివారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్, బీరప్ప నగర్, జగద్గిరి నగర్, మైసమ్మ నగర్, షిర్డీ హిల్స్, రాజీవ్ గృహకల్ప, శ్రీనివాస్ నగర్ లలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం "రోడ్ షో" నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలను నిధులతో అభివృద్ధి చేశామని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. 30న వేలి మీద ఇంకు.. మూడున రాష్ట్రమంతా పింకు.. అంటూ కార్యకర్తలు ప్రజలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు రుద్ర అశోక్, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా బలం ముందు మల్లారెడ్డి ధన బలం పని చెయ్యదు

- తోటకూర వజ్రేష్ యాదవ్ విజయం ఖాయం
- యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్‌రావు



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ ప్రజా బలం ముందు మల్లారెడ్డి ధనబలం పని చేయదని, మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని యూత్ కాంగ్రెస్ బోడుప్పల్ కార్పొరేషన్ నాయకులు రామగళ్ల నర్సింగ్ రావు(చంటి) అన్నారు. ఈ మేరకు బోడుప్పల్‌లో మీడియాతో మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డి అగడాలు, అరాచకాలు మితిమీరి పోయాయన్నారు. అందుకే ఆయన అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. మేడ్చల్ అభివృద్ధిని అగమాగం చేసిన మల్లారెడ్డి నేడు ధనబలంతో గెలిచేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రజా ఆదరణ ముందు మల్లారెడ్డి నోట్ల కట్టలు పని చేయబోదని, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విజయం ఖాయమని అన్నారు.

కబ్జాల మల్లారెడ్డి..నీ కాలం చెల్లింది



- నువ్వు వచ్చాకే వక్ఫ్ బోర్డు సమస్య వచ్చింది
- అన్నం తినడం మానేసి భూముల తింటున్నావ్
- వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కరిస్తా
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్‌లో కబ్జాల మల్లారెడ్డి పని అయిపోయిందని ఇక కల్లబొల్లి మాటలకు కాలం చెల్లిందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ పరిధిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో అవగాహన లేని విధానాలతో వక్ఫ్ భూముల పేరిట చీకటి జీవోలు తెచ్చి సుమారు పది వేల కుటుంబాలను రోడ్డున పడేశారని వాపోయారు. 30 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన లే అవుట్‌కు అన్ని రకాలుగా అనుమతులు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేసుకున్న ఇండ్లను అమ్మడానికి, కొనడానికి వీలు లేకుండా చేసిన ఘనత మల్లారెడ్డికే దక్కుతుందనిన్నారు. బిడ్డల చదువుల కోసమో, పెండ్లిల కోసమో ప్లాట్లు కొనిపెట్టుకుంటే నేడు అవి రిజిస్ట్రేషన్లు లేక ఇబ్బందులు పడుతూ కొందరు ప్రాణాలను సైతం కోల్పోయిన సంఘటనలు బోడుప్పల్‌లో చోటు చేసుకున్నాయని అన్నారు.

వక్ఫ్ భూముల సమస్యకు పరిష్కారం చూపకుంటే రాజీనామా చేస్తా

ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే వక్ఫ్ బోర్డు భూమి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానన్నారు. లేని పక్షంలో ఏడాది లోపే పదవికి రాజీనామా చేసేలా బాండ్ పేపర్ రాసిస్తానని వజ్రేష్ యాదవ్ అన్నారు. వక్ఫ్ భూమి సమస్య తెచ్చిందే మల్లారెడ్డి అని, ఐదేండ్లలలో ఏ రోజూ వక్ఫ్ సమస్యపై మాట్లాడని మల్లారెడ్డి నేడు హడావుడిగా సమావేశం ఏర్పాటు చేసి కేటీఆర్‌తో మాట్లాడించి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లు మొదలవుతాయని చెప్పిన మల్లారెడ్డి పది రోజులు గడిచినా ఎందుకు రిజిస్ట్రేషన్లు అవుతాలేవో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నరసింహరెడ్డి, రాపోలు రాములు, కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, కొత్త దుర్గమ్మ, బొమ్మకు కళ్యాణ్, అజయ్ యాదవ్, మచ్చ వరలక్ష్మి, కొత్త కిషోర్ గౌడ్, లోకేష్, ఎండీ అఫ్జల్, తోటకూర రవీందర్ యాదవ్, అసర్ల బీరప్ప, రాపోలు ఉపేందర్, చంటి, జైహింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి మల్లారెడ్డికి ఓటేస్తే ఆగమే..



- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్
- కాంగ్రెస్‌లో యువకుల చేరిక

నవతెలంగాణ-శామీర్‌పేట

అవినీతి మల్లారెడ్డికి ఓటేస్తే ప్రజలు ఆగమైతారని, అభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటేసి వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని అలియాబాద్ గ్రామంలోని పలు వురు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడకూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి కేసీఆర్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తాడని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కంఠం కృష్ణారెడ్డి, వెంకటేష్, రాంరెడ్డి, గ్రామాధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిండు



- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

తెలంగాణ ఆవిర్భావానికి ముందు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ప్రస్తుతం అప్పుల ఊబిలో కూడుకుపోయిందని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. దమ్మాయిగూడ మున్సిపల్‌లోని బండ్లగూడలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌తో కలిసి వజ్రేష్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మబలిదానాలతో సాధించుకున్న రాష్ట్రం నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్నదని చెప్పారు. నేడు కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్లను దోచుకుని అప్పుల ఊబిలో నెట్టిండని మండిపడ్డారు. ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నిలబెట్టుకోలేక పోయారని విమర్శించారు. ఈ సారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు యాదగిరి గౌడ్, దాసరి నర్సింహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి.. వజ్రేష్‌ను గెలిపించండి

- బీసీసెల్ ఉపాధ్యక్షుడు టీ.ఆర్.రవీందర్‌గౌడ్

నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు టి.ఆర్. రవీందర్‌గౌడ్ ప్రజలను కోరారు. ఆదివారం టీ.ఆర్ రవీందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో తూంకుంట మాజీ ఉపసర్పంచ్ మునుగొండ మాధవి రంగారావు, మాజీ వార్డు సభ్యులు పారంది నిర్మలాఅశోక్, నాయకులు నాగరాజు చారి కాంగ్రెస్‌లో చేరారు. వారికి రవీందర్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ 6వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, మన్నే శేఖర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు మంజుల సహదేవ్,రాజు యాదవ్, వెంకట్రామిరెడ్డి, హరి గౌడ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని అందరం ముందుకు తీసుకెళ్లాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

రాజ్యాంగ స్ఫూర్తిని అందరం ముందుకు తీసుకెళ్లాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాంపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. అంటరానితనాన్ని, అణిచివేత నిర్మూలనకు అంబేద్కర్ చేసిన కృషి గొప్పదన్నారు. ఆయన ఒక సామాజిక సంస్కర్త, సామజిక వేత్త అని కీర్తించారు. అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్తులో అంబేద్కర్ భారత రాజ్యాంగ ముసాయిదా డా.రాజేంద్ర ప్రసాద్‌కు సమర్పించి 74 ఏండ్లు గడిచిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ అరిగే రాములు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, మాజీ ఎంపీటీసీ మీసాల మల్లేష్, అంబేద్కర్ సంఘం సభ్యులు బందెలా పరమేష్, మీసాల భాస్కర్, మంచాల నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమాగ్రాభివృద్ధి



- మాజీ ఎంపీటీసీ ఇర్రి రవీందర్‌రెడ్డి
- కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమాగ్రాభివృద్ధి జరుగుతుందని మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడ గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఇర్రి రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో జగన్ గూడ గ్రామానికి చెందిన సాయిరాం యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బాలు, శ్రీకాంత్, రాజు తోపాటు 50 మంది యువకులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకులు జశ్వంత్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, దినేష్‌రెడ్డి, జగతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కేసీఆర్ : గడ్డం రమేష్



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని శామీర్‌పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని పొన్నాల గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గడపగడకూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గడ్డం రమేష్ మాట్లాడుతూ... కేసీఆర్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పేదల అభ్యున్నతికి దోహదపడుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు నర్సింగ్‌రావు గౌడ్, యాదగిరి, భిక్షపతి, భాస్కర్, చిత్తయ్య, భిక్షపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

ఘనంగా పొంగాల కార్యక్రమం

నవతెలంగాణ-కాప్రా

కమలా నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం కేరళ సంప్రదాయ పద్ధతిలో మలయాళీలు అమ్మవారికి పొంగాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తిక పౌర్ణమి ముందు రోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు ఏ ఎస్.ఆర్.నాయర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మలయాళీలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, రాజు, రాజన్, బాల మురగన్,రాజేష్, కాలనీవాసులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-కాప్రా

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం పూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోమటి రవి మాట్లాడుతూ.. భారతదేశంలో మనువాదం ప్రజల మధ్య చీలిక తెచ్చి శుద్రులను అగ్రవర్ణాలకు సేవకులుగా మార్చిన పరిస్థితి దీర్ఘకాలం నడిచిందన్నారు. 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం బాబా సాహెబ్ అంబేద్కర్ రచించి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ లౌకిక రాజ్యాన్ని తీసుకొచ్చారు. ఆ రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ప్రజలకు అంకితం ఇచ్చారని తెలిపారు. ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచిస్తే ఆనాడు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించిందన్నారు. వారికి మనువాదమే రాజ్యాంగమని చెప్పారని పేర్కొన్నారు. నేడు వారే బీజేపీ పేరుతో రాజ్యాన్ని పరిపాలిస్తున్నారని చెప్పారు. మనువాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడి రాజ్యాంగం రక్షించుకోవాలని చెప్పారు. కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. రాజ్యాంగం రూపొందించేందుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈఆర్‌పీఎస్ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కులు నేటి పాలకులు హరిస్తున్నారని తెలిపారు. ఆర్పిఐ అభ్యర్థి వేముల పుష్పలత మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలంరికీ ఓటు హక్కు ఇచ్చి ప్రజాస్వామ్యానికి కృషి చేసిన అంబేద్కర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ న్యాయవాది ప్రభుదాసు రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వెంకట సుబ్బయ్య, మురారి, శివరామకృష్ణ, మల్లేశం, బంగారు ఆచార్యులు, శారద, గోవిందరావు, శివ నారాయణ, జయరాజ్, బాలకృష్ణ, బాలరాజు, వేణుగోపాల్, లక్ష్మయ్య, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట్ మండలంలో..



నవతెలంగాణ-శామీర్‌పేట

రాజ్యాంగాన్ని అనుసరించి దేశంలో పరిపాలన వ్యవస్థ కొనసాగుతుందని, భారత రాజ్యాంగం పవిత్రమైనది శామీర్‌పేట జెడ్పీటీసీ మహంకాళి అనితలాలి అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శామీర్‌పేట మండల పరిషత్తు కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సేన నాయకులు తుంకి మల్లేశ, మురళీ, లింగం, కృష్ణ, నాగరాజు, నరేష్, బాలేష, శ్రీరాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై బీఆర్ఎస్ నాయకుల దాడి హేయం

నవతెలంగాణ-మేడ్చల్



జర్నలిస్టులపై బీఆర్ఎస్ నాయకుల దాడి హేయమైన చర్యని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలు కృష్ణప్రియ మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలో కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఓ విలేకరిపై దాడి ఘటన మరువకముందే మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో మరో విలేకరిపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారు. ఆదివారం గౌడవెల్లిలో మంత్రి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు డబ్బులు పంపిణీ చేసేందుకు టోకెన్లు ఇస్తుండగా అది చిత్రీకరిస్తున్న జర్నలిస్ట్‌పై దాడి చేశారు.

బండారికి మద్దతుగా జోరుగా ప్రచారం

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆదివారం నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 1, 2, 3లల్లో ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా సంక్షేమ పథకాలు వివరిస్తూ, స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బండారి



నాచారం గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మేడమ్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు వారిని శాలువలతో సత్కరించి బండారికి మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ.. గౌడ సంఘం సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో గౌడ కులస్తులకు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఎల్‌ఆర్‌ను గెలిపించి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. బండారికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశం



ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీ గౌడ సంఘం భవనంలో కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం సభ్యులతో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు సమావేశం అయ్యారు. అంతకుముందు బండారి లక్ష్మారెడ్డికి గౌడ సంఘం మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో బండారిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గౌడ కులస్తులు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏ.కృష్ణ గౌడ్, బి.బాలయ్య గౌడ్, టీ.కృష్ణ గౌడ్, మురారి గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్, పి. మల్లేశ్ గౌడ్, బి.వెంకటయ్య గౌడ్, వి.ఎట్టయ్య గౌడ్, హనుమాన్ దాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, డి.అశోక్ గౌడ్, జి.సాయన్న గౌడ్, దూసరి నవీన్ గౌడ్, చెక్కిళ్ల చంద్రశేఖర్ గౌడ్ నర్సింహా గౌడ్, భూపాల్ గౌడ్, శ్రీను గౌడ్, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం సభ్యులతో సమావేశం



కుషాయిగూడలోని రజక సంఘం సభ్యులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌తో కలిసి ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి, తాడూరి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ..కులవృత్తుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలన్నారు. రజకులకు దోభీఘాట్లకు అందిస్తున్న 250 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ద్వారా ఇప్పటికే లక్షల మంది లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల్లో లాండ్రీ కాంట్రాక్టును పూర్తిగా రజకులకే కేటాయించిందన్నారు. అనంతరం రజకులు మాట్లాడుతూ..లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, వీరేశం, యూత్ ప్రెసిడెంట్ వీరేందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓటమి ఖాయం : రావుల శ్రీధర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని బీఆర్ఎస్ ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సైనిక్‌పురిలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఓటమి ఖాయమని తెలిసి రేవంత్‌రెడ్డి చిల్లర పనులకు, చీప్ ట్రిక్స్‌కు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రూ.50 లక్షలకు ఎమ్మెల్సీని కొనబోయి దొరికిన దొంగ అని అన్నారు. కాంగ్రెస్ చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. కర్ణాటక ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ఎలక్షన్ కోడ్‌ను పట్టించుకోకుండా తెలంగాణలో ప్రకటనలు ఇస్తుందని, దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పంచుతున్న గ్యారంటీ కార్డులు బోగస్ కార్డులు అని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమయ్యిందన్నారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

నవతెలంగాణ-కీసర

కార్తీక మాసం సందర్భంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో ఆదివారం మహిళలు భారీ ఎత్తున సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

ఉపాధ్యాయులకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించండి

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల్లో ఉపాధ్యాయులకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షు లు ఆర్.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ విఠల్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాతోపాటు పక్క జిల్లాలైన నల్లగొండ,సూర్యాపేట,వికారాబాద్,రంగారెడ్డితో పాటు ఇతర జిల్లాల నుంచి చాలా మంది ఉపాధ్యాయులు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పని చేస్తున్నారని తెలిపారు. వీరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారి ఆర్డర్ కాఫీ, ఓటర్ ఐడీ కార్డు, ఫాం 12తోపాటు ఇచ్చినా కూడా ఆన్‌లైన్‌లో చెక్ చేసుకుంటే 'నాట్ సబ్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ రెక్వెస్ట్' అని వస్తుందని తెలిపారు. మొదట ట్రైనింగ్ దగ్గర ఇచ్చినా కూడా తమకు ఇలా వస్తుందో అర్థం కావడం లేద న్నారు. ఆర్‌ఓలకు వెరిఫై చేయించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వివక్ష లేని పార్టీ ఆప్ ఒక్కటే

● ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో అవినీతి, మతతత్వం, బంధుప్రీతి, వివక్ష లేని పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కటేనని, అందుకే అర వింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ నిజాయితీ, చిత్తశుద్ధిపై దేశ ప్రజలు అపారమైన నమ్మకం, విశ్వాసంతో ఆదరిస్తున్నారని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ 11వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం హిమా యత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఆప్ జండాను డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యంతో ముందుకెళ్తున్న ఆప్ దేశంలో వేగంగా విస్తరి స్తుందని తెలిపారు.2012వ సంవత్సరంలో ఇదే రోజున దేశంలోని సామాన్యుడు లేచి నిలబడి తన సొంత పార్టీ 'ఆమ్ ఆద్మీ పార్టీ'ని స్థాపించాడని, నాటి నుంచి నేటి వరకు ఈ 11ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్నో కష్టాలు వచ్చినా ఆప్ స్ఫూర్తి, అభిరుచి ఏమాత్రం తగ్గలేదన్నారు. దేశ పౌరుల ప్రేమతో అధిగమించి జాతీయ పార్టీగా అవతరించిందన్నారు.1949లో ఈ రోజున భారత రాజ్యాంగం ఆమోదించబడినందున ఆప్ ను ఈ రోజున స్థాపించాలని అరవింద్ కేజ్రీవాల్ ఎంచు కొని ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు.బీజేపీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు, విభజన రాజకీయాల వల్ల నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతతత్వాన్ని పెంచి పోషిచడం వల్లే ఉగ్రవాదం పెరుగుతుందని, ఇందుకు ముంబై ఉగ్ర దాడులే ఉదాహరణ అని, మతతత్వాన్ని అణిచివేస్తే ఉగ్రవాదం వేర్లు తెగుతాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామ్య రాజకీయ పార్టీలకు ఓటు వేసి గెలిపించాలని దిడ్డి సుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు మహమ్మద్ మజీద్, సోలొమన్ రాజు, డాక్టర్ అన్సారీ, అధికార ప్రతినిధి వినయ్ రెడ్డి, జావీద్ షరీఫ్, ఫణి భూషణ్, పరీక్షను రాజ్, నేతలు మోమిన్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఏఎంఎల్ న్యూస్‌లెటర్‌కు పీఆర్‌ఎస్‌ఐ జాతీయ అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్(హెచ్‌ఏఎంఎల్) వార్తాలేఖకు ప్రతిష్టాత్మక పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్‌ఎస్‌ఐ)-2023 జాతీ య అవార్డును గెలుచుకుంది. ఈ ఏడాది జూన్ త్రైమాసికానికి సంబంధించిన వార్తాలేఖలో ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ప్రత్యేకతలు, నిర్మాణ పూర్వం చేపట్టిన పలు పనుల వివరాలతో పాటు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నిర్వహించిన క్షేత్ర పర్యటనలు, ఇతరత్రా ఆకర్షణీయమైన ఫోటోలతో ప్రచురించింది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో వార్తాలేఖకు ఐటీసీ లిమిటెడ్ వారి న్యూస్ లెటర్‌తో కలిపి సంయుక్తంగా పీఆర్‌ఎస్‌ఐ జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని అందజేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ప్రజా సంబంధాల ఉత్సవ కార్యక్రమంలో హెచ్‌ఏఎంఎల్ సీపీఆర్వో మల్లాది కృష్ణానంద్‌కు రాజ్యసభ సభ్యులు సుధాంశు త్రివేది, పార్లమెంట్ సభ్యులు నరేష్ బన్సాల్ సమక్షంలో స్వామి చిదానంద సరస్వతి, రిషికేష్‌లు ఈ అవార్డును అందజేశారు. హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సీపీఆర్వో కృష్ణానంద్‌తో పాటు అతని బృందాన్ని అభినందించారు. హెచ్‌ఏఎంఎల్ సమాచార, పౌర సంబంధాలు అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోందని, ఈ అవార్డు ఆ అంశాన్ని సమర్థిస్తోందని ఆయన తెలిపారు.

కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఆళ్ల రామకృష్ణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్



కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన మొదటి వ్యక్తిగా 26 బీసీ తొలగించబడిన సంఘాల పోరాట కమిటీ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు తనను తాను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆదివారం కలుసుకున్నారు. ఆళ్ల రామకృష్ణ అతని బృందం చేసిన ఎన్నికల ప్రచారంపై రాహుల్ గాంధీ అభినందించి, ధన్యవాదాలు తెలి పారు. భారతదేశంలో కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన మొదటి వ్యక్తిగా ఆళ్ల రామకృష్ణ తనను తాను పరిచయం చేసుకున్నారు. 1414/2021, కులగణన సమస్యపై ఇటీవలి పరిణా మాలను వివరిం చారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కుల గణన అంశాన్ని చేర్చినందుకు రాహు ల్ గాంధీని అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 26 బీసీ తొలగించిన కులాలను తిరిగి చేర్చాలని అభ్యర్థించారు.అఖిల భారత ఓబీ సీ విద్యార్థి సంఘం జాతీయ సలహాదారులుగా ఆళ్ల రామకృష్ణ, జాతీయ అధ్యక్షులు గౌడ కిరణ్ కుమార్ రాహుల్ గాంధీని కలుసుకున్నారు.అఖిల భారత స్థాయిలో విద్యార్థుల సమస్యలపై వివరణాత్మక ప్రాతినిధ్యాన్ని సమర్పించారు.చివరగా రాహుల్ దీక్ష కోసం ప్రత్యేకంగా ఆళ్ల రామకృష్ణను అభినందించారు. కాం గ్రెస్ ప్రధాన అజెండా అయిన కుల గణన అంశంపై ఒక వ్యక్తి సుప్రీంను ఆశ్రయించారు.కుల గణన సమస్యపై ఏదైనా ఉంటే భవిష్యత్ సమాచారం కోసం ఆళ్ల రామకృష్ణ వ్యక్తిగత సమాచారాన్ని సేకరించారు.

వ్యవసాయ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

ఓ బాధిత కుటుంబం ప్రభుత్వానికి మొర ఈ సంఘటనపై సీబీఐచే విచారణ జరిపించాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వేల కోట్ల రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూమిని కబ్జా చేసి ముగ్గురు వ్యక్తులను హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఓ బాధిత కుటుంబం ప్రభుత్వానికి మొంపెట్టు కుంది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ సంఘటనలపై సీబీఐచే వెంటనే విచారణ జరిపించాలని ఆ బాధిత కుటుంబం డిమాండ్ చేసింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తారామతిపేట్ గ్రామ నివాసులు కొరకొక్కుల భూలక్ష్మి కుమార్తెలు, కొడుకుతో కలిసి మాట్లాడుతూ తారామతిపేట్ లో తన తండ్రి మూల స్వామికి చెందిన 200 ఎకరాల భూమిని తమ సమీప బంధువు, స్థానిక సర్పం చ్ మూల మహేష్ కుటుంబం, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి తదితరులు కలిసి తమ భూమిని అక్రమ లేవుట్లుతో కబ్జా చేశారని ఆరోపించారు.ఈ విష యాలపై తమ సోదరుడు అంజయ్య హైకోర్టును ఆశ్రయించారని, కబ్జాలను అడ్డుకుంటున్న తమ సోదరుడు అంజయ్య, సోదరుడి కుమారుడు శివ ప్రసాద్‌ను ఆధారాలు లేకుండా హత్య చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. 1980లోనే తమ తండ్రి మూల స్వామిని హత్య చేశారని, తమ సోద రుడు, ఆయన కుమారుడు హత్యలపై తమకు అనుమానాలు ఉన్నాయని, ఈ విషయాలన్నింటిపై సీబీఐచే విచారణ జరిపించాలని 2023, మార్చి 28న హైకోర్టు అదేశాలు జారీ చేసినట్లు ఆమె వివరించారు. వెంటనే సీబీఐచే విచారణ ప్రారంభించి, తమకు న్యాయం చేయాలని బాధితురాలు భూలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

28 నుంచి మద్యం దుకాణాలు బంద్



నవతెలంగాణ - హయత్ నగర్

ఈ నెల 30న తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు హయత్ నగర్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు బార్లు, వైన్స్ మూసి వేయాలని దుకాణ యజమానులకు సూచించారు. ప్రస్తుతం ప్రతి అధికారి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధుల్లో ఉన్నామని ఎవరైనా ఎన్నికల కమిషన్ ఆదేశాలను దిక్కరిస్తే, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సైతం ఈ ఎన్నికల్లో ఎక్కడైనా మద్యం, మత్తు పదార్థాలు విక్రయాలు చేసిన, సరఫరా చేసినట్లు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, లేకపోతే ఎక్సైజ్ శాఖ తెలంగాణ టోల్ ఫ్రీ నెంబర్ 180 0425 2523 లేదా 8712658743 వెల్లడించాలని కోరారు.

దొంగలు, కబ్జాకోరులకు స్థానం లేదు : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

దొంగలకు, కబ్జాకోరులకు ఎల్బీనగర్ నియోజకవర్గంలో స్థానం లేదని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధ్వజమెత్తారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీ నుంచి భాగ్యాలత వరకు దాదాపు 20 కాలనీల స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీని గుడ్డిగా నమ్మడానికి మేము కర్ణాటక ప్రజలం కాదని అన్నారు. దేశ ప్రజల విశ్వాసం పోగొట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ఏ ముఖంతో ఓట్లు అడుగుతారని, వరదలు వచ్చినప్పుడు, కరోన సమయంలో రాని కొత్త కొత్త నాయకులు ఓట్ల కోసం కొత్త వరసలతో వస్తున్నారని విమర్శించారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి, టిక్కెట్లు అమ్ముకుంటూ రేటెంత రెడ్డిగా మారాడని అన్నారు. అంతెందుకు వారి సొంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొనే ప్రకాష్ రావు..వారి పార్టీ నాయకులు అయిన మధుయాష్కీ మీద గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. దొంగ వీసాలు, నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించి..ఎంతో మందిని మోసం చేశాడని, వారి మీద పోలీస్ స్టేషన్లో 420 కేసులు కూడా నమోదు కావడం జరిగిందని, వారే స్వయంగా ఒప్పుకోవడం కూడా జరిగిందన్నారు. దానికి సంబంధించిన సాక్ష్యాలు యూట్యూబ్ లో ఉన్నాయని గుర్తుచేశారు.

అలాగే బీజేపీ నుంచి పోటీ చేస్తున్న సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా చేయడం వలన వారి బంధువులే ఆయన మీద దాడి చేయడం నిజం కాదా అని నిలదీశారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, శ్రావణ్, మహిళా అధ్యక్షురాలు అంజలి గౌడ్, గుజ్జ జగన్మోహన్, శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, సుధీర్, సరళ, యాదమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఆదివారం శాతవాహన నగర్ ,సత్యసాగర్ కాలనీ, సాయి గార్డెన్, వివేకానంద కాలనీలలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఓ.వి కుమార్, గణ, నాయకులు ముద్దగౌని యదయ్య గౌడ్ , ముద్దగౌని సుమన్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మాన్ఘాట్ చంపాపేట్ డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు వింజమూరి రాఘవాచారి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కావాలో.. అరాచక పాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఎల్బీనగర్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎండి సర్ఫుద్దీన్, కవిత, సను, లాలలిత భాయి, ఫ్యారి, రజిత, పనా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయం ఖాయమని తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం సుధీర్ రెడ్డికి మద్దతుగా ఎల్బీనగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్లైఓవర్లు, అండర్ పాస్ వంతెనలతో ఎల్బీనగర్ రూపురేఖలే మారిపోయాయని అన్నారు. మరొక సారి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, సాయమ్మ, మనెమ్మ, రజిత, సునీత, కలమ్మ, జంగమ్మ, మంగమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



ఎల్బీనగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశం గౌడ్ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వినుకొండ శ్రావణ్ కుమార్, కందికంటి చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, శివపురి కాలనీ, సాయిరామ్ నగర్, న్యూ శివపురి కాలనీ, మాస్ కాలనీ, మణిపురి కాలనీ, లింగోజిగూడ విలేజ్, ధర్మపురి కాలనీ, విజయపురి కాలనీ, అదికారి నగర్, అల్తాఫ్ నగర్ కాలనీలలో ఇంటింటికీ తిరిగి, సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పర్నే వరప్రసాద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు పగిడిమర్రి తిలక్ రావు, కందికంటి శ్రీధర్ గౌడ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డెరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ గడ్డ ప్రజల శ్రేయస్సే లక్ష్యం : మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ గడ్డ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ హామీ ఇచ్చారు. వనస్థలిపురంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణ బాంధవుల కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధుయాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సకలజనులను ప్రేమించే వ్యక్తిగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాలలో ఉన్న పేదల గురించి ఆలోచించే వ్యక్తిగా మీ ముందుకు వచ్చానని..ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే, మీ గొంతుకగా ఎల్బీనగర్ గడ్డ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తానన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి జక్కడి ప్రభాకర్ రెడ్డి, ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ శాలిని, డివిజన్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వనస్థలిపురం



ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌కు మద్దతుగా టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ సారథ్యంలో ఆదివారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్, సాగర్ కాంప్లెక్స్ 1, 2, శ్రీపురం కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కెవిఎన్ రెడ్డి, ఎల్బీనగర్ మహిళా కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మీ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనసూయ , సుజాత రెడ్డి, రాగసుధ, అమరావతి, లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..

నవతెలంగాణ - సంతోష్ నగర్



అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అని ఎల్బీ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ఘాట్ చంపాపేట్ డివిజన్‌లో అధ్యక్షుల శ్రీపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డిఫెన్స్ కాలనీ, మాధవనగర్ కాలనీ, దుర్గానగర్ కాలనీ, శ్రీనిధి కాలనీ, హనుమాన్ నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. గోపాల్ ముదిరాజ్, బద్రీగుప్త, చీర ప్రదీప్, గోపి, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, హనుమంతరెడ్డి, జంగయ్య గౌడ్, జిట్టా సురేందర్ రెడ్డి, తొకటి కిరణ్, కారకొండ శివ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణలో శెట్టిబలిజతో సహా 26 కులాలను తొలగించడం బాధాకరమని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వనస్థలిపురంలో పీవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గౌడశెట్టి బలిజ సంక్షేమ సంఘం కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మధుయాష్కీ గౌడ్ హాజరై మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో కేటీఆర్‌కు మీరు ఇచ్చిన వినతిపత్రం తీసుకొని, హామీ ఇచ్చి కూడా ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన ఈ రిజర్వేషన్స్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, వాటిని కాలరాస్తూ రాజ్యాంగ వ్యతిరేకంగా ఈ దొరలు రిజర్వేషన్లు తీసివేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మకుటం సదాశివ గౌడ్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, గౌడ శెట్టిబలిజ కులస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

సామాజిక కార్యకర్తగా షేక్ సలేహ బావాజీర్



నవతెలంగాణ - సంతోష్ నగర్

అంతర్జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ సంస్థ హైదరాబాద్ జిల్లా సామాజిక కార్యకర్తగా షేక్ సలేహ బావాజీర్ ఎన్నికయ్యారు. యాకుత్ పురా నియోజకవర్గం మొగల్ పురా డివిజన్ పరిధిలోని అంతర్జాతీయ ఫౌండర్ అధ్యక్షుడు నిరాజ్ సింగ్ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ బషారత్ అల్లాహ్ ఐడి కార్డ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షేక్ సలేహ బావాజీర్ మాట్లాడుతూ సమాజ సేవలో ముందు ఉంటానని అన్నారు. అనంతరం అధ్యక్షులు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం

- ఉప్పల శ్రీనివాస గుప్తా



నవతెలంగాణ- నాగోల్

సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీధర సంపత్ గుప్త ఎన్నికయ్యారు. కొత్తపేట నాగోల్ రోడ్‌లోని మిత్ర బంకిట్ హాల్‌లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సాగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఐవీఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ అశోక అగర్వాల్, ఐవీ ఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఆర్యవైశ్య ప్రముఖులు పబ్బా చంద్రశేఖర్, కోడిపాక నారాయణ, కట్ట రవీందర్, ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి, కటకం శ్రీనివాస్, చింతల రజనీకాంత్ గుప్తా పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను భాగ్యనగరంగా మార్చడమే బీజేపీ లక్ష్యం

- ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

హైదరాబాద్‌ను భాగ్యనగరంగా మార్చడమే బీజేపీ పార్టీ లక్ష్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా కర్మన్‌ఘాట్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చి కేసీఆర్..స్వరాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో అవినీతి, కుంభకోణాలు వెలుగు చూశాయన్నారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రిష్వత్ కోర్ సమితి అంటూ విమర్శించారు. ఈ ఎన్నికల్లో సామ రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఖాదీ బోర్డు సభ్యులు శేఖర్ జీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కళ్లెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బీజేపీ కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహ రెడ్డి, వంగా మధుసుదన్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, రంగా నర్సింహగుప్త, చింతల అరుణ సరేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

సామ రంగారెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ 1, 2లో ఆదివారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంటి ంటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయుల మోర్చా కన్వీనర్ భూపాల్ రెడ్డి, శంకరయ్య గౌడ్, జిల్లా కార్య వర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్ యాదవ్ ఆదివారం డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అధికారుల పరిశీలన



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అదనపు ఈవీఎంలను జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి శ్రీరామ్ కుమార్ సథురప్పన్ ఆదివారం పరిశీలించారు. తర్వాత డీఆర్ సీ సెంటర్ లో నిర్వహించిన మార్క్ డ్ కాపీ ప్రిపరేషన్,



ఎన్నికల మెటీరియల్‌ను కూడా పరిశీలించారు. అనంతరం తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఐఆర్ఎస్ అధికారి ప్రియ రంజన్ శ్రీవాస్తవ్, వ్యయ పరిశీలకులు ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థులు పెడుతున్న ఖర్చులను పరిశీలించారు. ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్ టీ, వీఎస్ టి టీంలతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ టీం సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు. టీం సభ్యుల పని తీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ రవీందర్ కుమార్, నోడల్ అధికారులు, అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్, బి.ప్రసాద్ రావు, నోడల్ అధికారి, ఎమ్ సీసీ, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



సామాజిక వాలంటీర్ల సేవలు అభినందనీయం

- జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవాని

నవతెలంగాణ-హయత్ నగర్

సామాజిక వాలంటీర్ల సేవలు అభినందనీయమని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవాని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ యూనిట్-1 బాలుర విభాగ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేష్ భవాని "పిల్లల కోసం" కార్యక్రమంలో వాలంటీర్లు ఎంచుకున్న పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పిల్లల కోసం" సామాజిక కార్యక్రమం కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకొని విజయవంతంగా అమలవుతుందన్నారు. హయత్ నగర్ బాగ్, హరిజనవాడ, లాల్ బహదూర్ నగర్, కుంట్లూరు, ఇంజాపూర్, ఎన్టీఆర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. వాలంటీర్లు తమ ఎంచుకున్న పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను అన్ని రకాలుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఈ కార్యక్రమం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సచిన్, అంజి, లోకేష్, రాకేష్, చరణ్, శ్రీరామ్, పృధ్వి, సమీర్ రాహుల్, పవన్ కుమార్, రాజు, రాహుల్ శర్మ, దేవీదాస్, హనుమంతు నాయక్, సాయికుమార్, అజయ్, షకీర్, అనంతరెడ్డి, అఖిల్ లను అభినందించారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ మద్దతు



నవతెలంగాణ- హయత్ నగర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు తెలపడంలో భాగంగా ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రహాల ఎదుట ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు మద్దతుగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీని, సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్న బీజేపీని విశ్వసించి మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఈ నెల 30న జరిగే ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా నియోజకవర్గంలో ఉన్న మాదిగలు, ఉప కులాలు, అణగారిన వర్గాలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు ప్రతి ఒక్కరిని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి చేస్తుందని కళా మండలి రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపాక అనిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి బత్తిన సుధాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు ఇమ్మానియేల్ మాదిగ, ప్రకాష్ మాదిగ, కొమ్ము రాజశేఖర్ మాదిగ, గణేష్ మాదిగ, మల్లెపోగు రాజు మాదిగ, మౌలాలి మాదిగ, రవిప్రకాష్ మాదిగ, అశోక్ మాదిగ, విజయ్ కుమార్ మాదిగ, యాచారం శివ కుమార్ మాదిగ, గ్యార వెంకటేష్ మాదిగ, రాజు మాదిగ, పోతుగంటి ఉదయ్ కిరణ్ మాదిగ, నవీన్ మాదిగ, దినాకర్ మాదిగ, వర్ధరాజు మాదిగ, కృష్ణ మాదిగ, రాము మాదిగ పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమానికి వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల్ అరుణ సురేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ -నాగోల్



తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

• మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని మహేశ్వరం ఎల్బీనగర్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ పరిధిలోని 02, 03, 04, 05, 24, 25, 26 డివిజన్లలో రోడ్ షో అనంతరం ఆర్మీ స్కూల్ ఎదురుగా, అల్మాస్ గూడ వద్ద జరిగిన భారీ సభలో మంత్రి మాట్లాడారు. నాడు వర్షాలు వస్తే ఇపుడు పోటీలో ఉన్న నాయకులు ట్రాక్టర్‌లో తిరిగితే, మోకాల్లోతు నీళ్లలో నేను తిరిగానని గుర్తుచేశారు. కరోనా, కష్టాల్లో కనబడని నేతలు నేడు మీ ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఒక పార్టీ తరపున పోటీ చేస్తున్న నాయకునికి తాండూరులో సీటు అడిగితే, మహేశ్వరంలో ఇచ్చారని, ఇష్టం లేకున్నా పోటీ చేస్తున్నట్లు చెబుతున్నారని, రేపు ఎన్నికలు అయ్యాక వీళ్ళు కనిపిస్తారా అని ప్రశ్నించారు. నియోజకవర్గములోని బడంగ్ పేట్, మీర్ పేట్, తుక్కుగూడ, జల్ పల్లి జంట కార్పొరేషన్లు, జంట మున్సిపాలిటీలలో రూ.832 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నాలాల అభివృద్ధికి రూ.110 కోట్లతో నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ.280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్ పల్లి, తుక్కుగూడల పరిధిలోని 11 చెరువులలో రూ.40 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.13 బస్తీ దవాఖానలు, 8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, నాయకులు రోహిత్ రెడ్డి, తుపాన్ రెడ్డి, కంచ నాగేందర్ గౌడ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ ద్వారానే సబ్బండ వర్గాల సంక్షేమం అని మహేశ్వరం ఎల్బీనగర్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఆర్కే పురం డివిజన్‌లో ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన



రోడ్డు షో కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. ఆర్కేపురం డివిజన్లో దాదాపు 800 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలలో గుబులు మొదలైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పార్టీని మరొకసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, గొడుగు శ్రీనివాస్, లింగస్వామి గౌడ్, సాజీద్, నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళా రెడ్డి, వెంకటేష్ గౌడ్ ,పెంబర్తి శ్రీనివాస్, వాజిద్ పటేల్ పాల్గొన్నారు.

సబితమ్మను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - బడంగ్ పేట్



కారు గుర్తుకు ఓటేసి, మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో 11వ డివిజన్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, 11వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్‌లు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అఖిల్ లిక్కీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ పెండ్యాల కృష్ణ యాదగిరి, దేవేందర్, మామిడిపల్లి యువ నాయకులు నవీన్, ప్రవీణ్, నరేందర్, స్వామి, శివాజీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఐఎం చేతిలో బీజేపీ, బీఆర్ఎస్‌లు కీలుబొమ్మలు



• కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎంఐఎం పార్టీ చేతిలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కీలుబొమ్మలని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ఆదివారం సైదాబాద్ డివిజన్‌లోని ప్రెస్‌కాలనీ, న్యూ సైదాబాద్ కాలనీ, సాయిరాంనగర్, ఎల్ఐసీ కాలనీ, మాధవనగర్, కరణ్‌బాగ్ కాలనీలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో అవసరం లేకున్నా రోడ్లను తవ్వి, తిరిగి రోడ్లు వేయడం, మంచినీళ్లు, డ్రయినేజీ పైపులైన్లను కొత్తవి వేస్తామంటూ నమ్మిస్తూ తవ్వకాలు చేసి పాత పైపులు వేసి ధన నష్టం చేశారని ఆరోపించారు. ఎంఐఎం పార్టీకి అభివృద్ధి అంటే తెలియదని, రౌడీయిజం, గుండాయిజం, కబ్జాలు, బెదిరింపులు తెలుసు అని ఎద్దేవా చేశారు. ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని, అవినీతి రహితంగా మేం బాధ్యతలు నిర్వహిస్తామని.. ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు గంట కృష్ణ, మదన్‌బాబు, రవి, రామరావు పాల్గొన్నారు.

'రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలి'

నవతెలంగాణ - బడంగ్ పేట్

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దెదించాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశం మేరకు నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్ర



రవి, రాము, ముచర్ల ఆనంద్, పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దొరల గడీల పాలనను అంత చేద్దాం

• మహేశ్వరం అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను అంతం చేసి, ప్రజా పాలనను నిర్మిద్దామని మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్, కమల నగర్ కాలనీల్లో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. గత ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మరోసారి అధికారంలోకి రావడానికి మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి, అధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, నాయకులు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్‌లో గుబులు

నవతెలంగాణ - చైతన్యపురి/ ఎల్బీనగర్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్



పార్టీలో గుబులు పట్టుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆదివారం రామకృష్ణ పురం, సరూర్ నగర్ డివిజన్‌లలో గడపగడపకూ తిరుగుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందన్నారు. ఇచ్చిన హామీలను వందరోజుల్లో అమలు చేసి తీరుతుందన్నారు. ఈ ప్రచారంలో ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, బోని శంకర్, మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రవీంద్ర (హైటెక్ రాము), ఏవీ రావు, పగడాల శ్రీశైలం, అక్బర్, పవీ రెడ్డి కళ్యాణ్ యాదవ్, నాభి, ఇస్మాయిల్, పింటు, సలీం, అలీ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని ఆ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆర్కేపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ - చైతన్యపురి



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత, ఆ పార్టీ రాష్ట్ర యువజన చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్ పరిధిలో వాసవి కాలనీ, మార్గదర్శి కాలనీల్లో మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కేవీఆర్ కొడలు అంజనీరెడ్డితో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్, శకుంతల, శిరీష చౌదరి, నిర్మల రెడ్డి, సోనీ, ధనలక్ష్మి, శ్రీవల్లి, సునీతరెడ్డి బాలమణి, నాగవలి తదితరులు పాల్గొన్నారు.

విలువైన ఓటును అభివృద్ధి కోసం వేయాలి

• ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఎంతో విలువైన ఓటును అభివృద్ధి కోసం వేయాలని, ఆ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజీపూర్ గ్రామంలో, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలో ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీని రూ.కోట్లాది నిధులతో అభివృద్ధి చేశానని అన్నారు. తనను గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనాజీపూర్ సర్పంచ్ కావలి రంగయ్య, సహకార సంఘం వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మ జంగమయ్య, సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి, కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి, దండెం కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలకృష్ణ, చెరుకూరి రేణుక జగన్, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ సత్తార్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వికసించిన బ్రహ్మ కమలం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లో సంఘ సేవకులు యూ.ఎన్.ఆర్. సురేష్ గౌడ్ నివాసంలో బ్రహ్మ కమలం పువ్వు ఆదివారం వికసించింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంతాల వాసులు వికసించిన బ్రహ్మ కమలం పువ్వును తిలకించారు. గత మూడు సంత్సరాల నుండి ఎదురు చూస్తే ఈరోజు బ్రహ్మ కమలం పూయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు.

ప్రాణదాతకు దక్కిన పురస్కారం



- **విలేకరి ప్రాణాలను కాపాడిన గుడి వాచ్‌మెన్**

నవతెలంగాణ-మల్కాజిగిరి

సమయస్ఫూర్తితో విలేకరి ప్రాణాలు కాపాడిన వాచ్ మెన్‌కు రూ.5500లు గిఫ్ట్ నగదు, శాలువాతో సన్మానించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మల్కాజిగిరి నియోజకవర్గంలో సీనియర్ విలేకరైన మండే సురేష్ మంగళవారం రోజున మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోగల మూడు గుళ్లో కూర్చున్న చోటే సోమశిల్లీ కార్డు యాక్ అరెస్టుకు గురి అయ్యారు. సాటి విలేకరి కుమ్మరి రాజు, ఆలయ కమిటీ సభ్యులు వెంటనే కోల్కొని విలేఖరి సురేష్‌ని కాపాడే ప్రయత్నం చేశారు. గుడిలో వాచ్‌మేన్‌గా పనిచేస్తున్న ఎర్రబోయిన నవీన్ భీష్మ సమయస్ఫూర్తితో విలేకరి సురేష్‌కి సీపీఆర్ నిర్వహించి ప్రాణాలు కాపాడారు. వెంటనే అక్కడినుండి పౌలామి ఆసుపత్రికి తరలించడంతో,విలేకరి సురేష్‌కి కార్డియాక్ అటాక్ జరిగిందని డాక్టర్లు నిర్ధారించి వైద్యం అందించి స్టంట్ వేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన జంగాల శ్రీరామ్ యాదవ్, వెంకట్ కిషోర్‌లు ఆదివారం మూడు గుళ్ళో వాచ్‌మెన్‌ను శాలువాతో సన్మానించి రూ.5500 నగదును బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలేకరులు కుమ్మరి రాజు, మహేందర్ యాదవ్, శివ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు గుంటి సత్యనారాయణ యాదవ్, సుందర్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అభివృద్ధిని సాధిద్దాం



- **మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్, మహేంద్రనగర్, వాణినగర్, ఇంద్రసింగ్‌నగర్, మాణిక్యనగర్‌లో ఎన్నికలరంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.యం. ప్రతాప్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.యం. ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఎన్నికల్లో గెలిచిన అనంతరం అర్హులైన వారికి అందిస్తామన్నారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత పాలకులు అభివృద్ధిని తుంగలో తొక్కి సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఇటువంటి చేతకాని ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో 131 కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ జాకీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దయ్య, యూత్ నాయకులు సంతోష్, డివిజన్ ఎస్సీ సెల్ చైర్మెన్ బింగి లక్ష్మీనారాయణ, ఐఎటీయూసీ నాయకులు ఈశ్వర్, వెంకటేశ్వర రావు, నాగార్జునరావు, మహిళా నాయకురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ,కార్పొరేటర్ మేకల వెంకటేష్ కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్ ప్రజాప్రతినిధుల సమక్షంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం 13వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, స్థానికులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు,ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- **కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను నవంబర్ 30న జరిగే ఎన్నికలలో మూడో నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని వివరించారు. పేదల అభివృద్ధికి కట్టుబడి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే రూ.2వేల ఆసరా పింఛన్‌ను రూ.5వేలకు పెంచడంతోపాటు మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ఆడపడుచుల బ్యాంక్ ఖాతాల్లో నెలకు రూ.3వేలు జమ అవుతాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆమె పేర్కొన్నారు.

సేవకుడిలా పనిచేస్తా, ఒక్క అవకాశం ఇవ్వండి

- **బీజేపీ అభ్యర్థి ఎన్.రామచంద్రరావు**

నవతెలంగాణ-మల్కాజిగిరి



మల్కాజిగిరి నియోజకవర్గం,ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జేఎస్ ఆర్కేడ్‌లోని బంక్వెట్ హాల్‌లో, మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలు గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన, వారు మల్కాజిగిరి ప్రజలకు రాజుల చలామణి అయి ఎలక్షన్స్‌లో ప్రజలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేశారని అన్నారు. మల్కాజిగిరి ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి మల్కాజిగిరిలో బీజేపీ పార్టీని గెలిపించాలని కోరారు. తనను ప్రజలు గెలిపిస్తే తాను సేవకుడిలా మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, వారంలో ఒకరోజు పేద ప్రజలు కోసం న్యాయ దర్బార్ ఏర్పాటుచేసి పేద ప్రజలకు చట్టపరమైన సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మల్కాజిగిరిలో శాంతి భద్రతలను కాపాడుతూ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కాలనీలలో, బస్తీలలో సమస్యలన్నీ తీర్చడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉరవల్లి శ్రావణ్, కానీ రాజ్యలక్ష్మి, గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్, సీనియర్ నాయకులు వెంకట కిశోర్ ,బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడిగా ఎదిగా

- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్,**
- **మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు**

నవతెలంగాణ-వనస్థలిపురం



ఎల్బీనగర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు స్వర్ణమాధవి ఆధ్వర్యంలో వనస్థలిపురం డిపార్కులో కమ్మ ఆత్మీయ సమీక్ష కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్, మాజీ మంత్రివర్యులు మాండవ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ జీవితం లో మచ్చలేని రాజకీయ నాయకుడిగా ఎదిగానన్నారు. రాష్ట్రంలో గర్వించే గౌరవించే నాయకులు మండవ వెంకటేశ్వర్ రావు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాలకు అతీతంగా అమెరికాలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చానన్నారు. ఏ ఉద్యోగం పొందాలి అన్న బయోడేటా చూస్తారు. నా బయోడేటా చూసి నాకు ఓటేయండన్నారు. బాలకృష్ణ నేను ఒకే తరగతిలో చదువుకున్నామని నాకు మంచి మిత్రుడని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక ఎల్బీనగర్ నియోజకవర్గం యువత ఉద్యోగాలు లేక తాగుడికి గంజాయికి అలవాటు పడుతున్నారని బాధపడ్డారు. సెటిలర్ అనే పదం రాజ్యాంగ విరుద్ధమని ఆ పదాన్ని వాడొద్దని అన్నారు. హైదరాబాద్ హైటెక్‌గా మారిందంటే అందులో చంద్రబాబు పాత్ర తీసివేయలేనిది. ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ రెండవ ఆఫీస్ హైదరాబాద్ లో పెట్టడంలో ఆయన పాత్ర ఉంది. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 3000 మంది యువకుల బలిదానాలతో ఏర్పడ్డ రాష్ట్రం జాతిపితలాగా ఉండాల్సిన కేసీఆర్ అదృష్టవశాత్తు సీఎం అయి ప్రజల తిరుగుబాటుకు గురవుతా ఉన్నాడని, మనం ఇక్కడే పుట్టాం మన శ్వాస తెలంగాణ కావాలి అని పిలుపునిచ్చారు. ఓటు అనేది మన హక్కు విజ్ఞులైన మీరు విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలి. నిజామబాద్ ఎంపీగా మధు యాష్కి ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. కానీ కేసీఆర్ లాగా ఒక్క మాట కూడా తిట్టలేదు. ఈరోజు దేశంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా వాక్ స్వాతంత్రం లేకుండా పోయింది. మధుయాష్కి రాహుల్ గాంధీ కి అత్యంత సన్నిహితుడు బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తి ,పార్టీకి విధేయుడు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనారోగ్య కారణంగా హాజరు కాలేనప్పటికీ రేణుకా చౌదరి మధు యాష్కీ ని గెలిపించాలని చరవాణి ద్వారా సభాధ్యక్షులకు సంక్షిప్త సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఓబీసీ చైర్మెన్ అజిత్ సింగ్ యాదవ్, ఏపీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ , నియోజకవర్గం ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, పారిజాత నర్సింహా రెడ్డి. నేలపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

14

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

బాకారం పోచమ్మ ఆలయంలో పూజలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ పార్టీలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి వినూత్న పద్ధతుల్లో ఎన్నికల ప్రచారం చేపడుతూ విశేషంగా ఆకట్టుకుంటున్నారు. దేవాలయాల్లో తమ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేస్తుండటం విశేషం. రాంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో బాకారం పోచమ్మ దేవాలయంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ ఆ పార్టీ ప్రచార కరపత్రాలను అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజలు చేప ట్టారు. అనంతరం పలు ప్రాంతాల్లో నివసించే ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణు గౌడ్, నరేందర్ రావు, రమణా రెడ్డి, రామకృష్ణారెడ్డి, రజనీకాంత్, అనిల్ రాజ్, సాయి యాదవ్, బబ్లూ యాదవ్, బన్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి మూల విరాట్ పురాతన విగ్రహం మాయం

- దేవాలయ అధికారులు, ప్రధాన పూజారుల పొంతనలేని సమాధానాలు
- శ్రీలక్ష్మీనరసింహస్వామి భక్త సమితి నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

శ్రీలక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ పురాతన విగ్రహం ఏమైందనేది మిస్టరీగా మారిందని, దేవాలయం అధికారులు, ప్రధాన పూజారులు, ఇతర సిబ్బంది మూలవిరాట్ పురాతన విగ్రహంపై పొంతనలేని సమాధానాలు చెప్తుండడం సందేహాలకు తావిస్తుందని శ్రీలక్ష్మి నరసింహస్వామి భక్త సమితి నిజ నిర్ధారణ కమిటీ వెల్లడించింది. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి భక్త సమితి అధ్యక్షులు ఎస్.ప్రభాకర్‌రెడ్డి, కృష్ణం రాజు మాట్లాడుతూ ఇటీవల తమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ యాద గిరిగుట్టను సందర్శించిందని, అక్కడ విషయాలను పరిశీలించి, నివేదికను సమర్పిం చిందని తెలిపారు. దీని ప్రకారం సుమారు మూడు అడుగులుగా ఉన్న స్వయంభూ దేవాల యాన్ని 12 ఫీట్ల లోతుకు తవ్వింది నిజమేనని, తమ విచారణలో వెల్లడైనట్లు చెప్పారు. దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా జరిపిన తవ్వకాలలో ఈ మేరకు సంపద బైటపడిన ట్లుగా భక్తులు, స్థానికులు చెబుతు న్నారని పేర్కొన్నారు. అంతా తానై యాదాద్రిని అభివృద్ధి చేసినట్లు చెబుతున్న సీఎం కేసీఆర్ అసలు తవ్వకాలలో బైటపడిన వస్తువులను బాహ్య ప్రపంచానికి ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నిం చారు. దేవాలయంలో విలువైన సంపద బైటపడినందునే నిర్మాణ ప్రక్రియను అంతా గోప్యంగా జరిపించారని, బాలాలయాన్ని దూరంగా ఏర్పాటు చేశారని, పునర్నిర్మాణ పనులను భక్తులు, ప్రజలను చూడకుండా చేశారని తెలిపారు. ఈ సమావేశంలో భక్త సమితి కోశాధికారి మహేశ్వర రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



- హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి అవగాహన పెంచుకోవాలని హై కోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని సూచించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.జి.ప్రియదర్శిని మాట్లా డుతూ భగవద్గీత, ఖురాన్, బైబిల్ వలే రాజ్యాంగ గ్రంథం ఇళ్లలో ఉంచుకోవాలని సూచించారు. రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పొందు పరిచి ఉన్నాయని, అలాగే ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఉన్నాయని ఆమె వివరించారు. ముఖ్యంగా సమాజంలో అంటరానితనం అంతమొందించడానికి అందరూ పాటుపడాలని కోరారు. అనంతరం రిటైర్డ్ ఐఎఎస్ అధికారి సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దోజీరావు, ట్రస్ట్ అధ్యక్షులు పి.రత్నం, ప్రధాన కార్యదర్శి పి.బాబురావు, ప్రతినిధులు కె.కె.రాజా, ప్రసాద్ రావు, వినోద్, గనుమల జ్ఞానేశ్వర్, టి.పద్మారావు, బాలకృష్ణ, ఎ.వి.పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు నిమ్న జాతులకు దక్కలేదు

వడ్డమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడిచిన రాజ్యాంగ ఫలా లు నేటి వరకు నిమ్న జాతు లకు దక్కలేదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్డమూరి కృష్ణ స్వరూప్ ఆరోపిం చారు. రాజ్యాంగ దినోత్సవం పురస్క రించుకుని పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్‌నగర్, లిబర్టీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాటా డుతూ అంబేద్కర్ రచిం చిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి కుట్రలు చేస్తున్న మోడీ సర్కార్ ను రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని ఆరోపించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పునాది గల సోషల్ జస్టిస్ సంవిధాన్ ప్రపంచంలోనే అత్యంత ఉత్తమ రాజ్యాంగాన్ని అంబేద్కర్ జాతికి అంకితం చేశారని గుర్తు చేశారు. రాజ్యా ంగాన్ని అమలు చేయడానికి ప్రధానంగా మోడీ సర్కార్ హటావో.. సంవిధన్ బచావ్ అనే నినాదంతో తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ భాస్కరరావు, డిబిఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, పార్టీ ముషీరాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ చెక్క శ్యామ్ కుమార్, నాయకులు చిప్పర్తి కరుణాకర్, సుబ్బారావు, మద్దెల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు మీద అవగాహనా ర్యాలీ

- స్మై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్మై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించి ఓటు హక్కు గురించి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు



- థీమ్ : భారత్ ఏక్ ఆస్తా

నవతెలంగాణ-అంబర్ పేట

ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ సీబీఎస్ఈ, ఎస్ఎస్‌సీ 43వ వార్షిక సాంస్కృతిక దినోత్సవాన్ని నాంపల్లి లలిత కళా తోరణంలో భారత్ – ఏకే ఆస్తా థీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె.సీతారామారావు, వైస్‌చాన్స్ లర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా విద్యా సంస్థలను నడపడం అంత సులువు కాదని, ఈ కార్యక్రమాలను చూసిన ఆయన నెహ్రూ "డిస్కవరీ ఆఫ్ ఇండియా" బుక్ సారాంశాన్ని గుర్తు చేసుకున్నారు. భారత్ ఆధునీ కరణ మార్గంలో మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఆయన యువతలో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. ప్రత్యేక థీమ్‌ను ఎంపిక చేసి అమలు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ అభినందించారు. వైవిధ్యం ఏకత్వం మిళితమైన ప్రదర్శనలతో కూడిన కార్యక్రమాలు ఆహ్వానితులను ఉత్తేజ పరిచాయి. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, వారసత్వం సమ్మిళిత కళాఖండాలు ప్రదర్శన, పర్యావరణ రక్షణ పెంపొం దించడం పై అవగాహన ప్రదర్శనలతో విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. వివిధ సంస్కృతులకు ప్రాతినిధ్యం వహిస్తూ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించిన విద్యార్థులు తమ ప్రదర్శనల్లో అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి వేద కుమార్ మణికొండ, ఛైర్మన్, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ స్కూల్ యొక్క చీఫ్ పాట్రన్ అధ్యక్షత వహించి, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆసక్తి ఉన్న రంగాలను వారి అభిరుచికి తగ్గ విధంగా బాటలు వేసి వారి నిర్దేశిత గమ్యాన్ని చేరుకునే విధంగా తీర్చిదిద్దడం లో బాధ్యత వహించాలని సూచించారు. సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి అవకాశాలను మరింత మెరుగ్గా ఉపయోగించుకో వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి సీతామూర్తి, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ హైదరాబాద్, ఎడ్యుకేషన్ డైరెక్టర్, హైదరాబాద్ సహోదయ స్కూల్స్ క్లస్టర్ చైర్ పర్సన్, అండ్ నృత్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుధాకర్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రత్నశ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నృత్య విభాగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ ప్రార్థన మణికొండ, డైరెక్టర్ కట్ట ప్రభాకర్ కమిటీ సభ్యుడు, యెస్.ధనంజయ, రామంజుల, ప్రిన్సిపల్, ఫహ్మీద షమీం, ప్రధానోపా ధ్యురాలు ఫతిమ ఖాజిం, ప్రధానోపాధ్యురాలు, ప్రిప్రైమరీ స్కూల్, శ్రీ సయద్ సాబిర్ , ఫార్మర్ కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొదిస్తాం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

నవ తెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంత మొదిస్తంఅని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. బాగ్ అంబర్ పేట డివిజన్ చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రము ఖ గంగపుత్ర నాయకులు దివిటి రజనీకాంత్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన అంతమొందిం చేందుకు యువకులు విద్యార్థులు కుల సంఘాలు అందరు ఏకతాటి పైకి వచ్చి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అడుగు అడుగున అడ్డుకుంటున్నారని విమర్శించారు. దివిటి రజనీకాంత్ బీఆర్ఎస్ పార్టీని వీడడం అధికార పార్టీకి పెద్ద దెబ్బ అని గుసగుసలుతః కార్యక్రమంలో నాయకులు అజయ్ కుమార్ చుక్క జగన్ అక్కినేని రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com



లక్డికాపూల్‌లోని లూథరన్ చర్చిలో ఫాస్టర్స్ చేత ఆశీస్సులు పొందిన ఖైరతాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విజయరెడ్డి. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పి.విజయరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వారు ఆశీస్సులు అందజేశారు. నవతెలంగాణ-హిమాయత్ నగర్

జాతీయ సేవాలో ఓయూ
ఎన్‌సీసీ క్యాండిడేట్స్ సేవలు ఎనలేనివి..

ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మీ నారాయణ
ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా 5కె రన్, చెరువు శుభ్రం చేసిన క్యాండిడెట్స్



నవ తెలంగాణ-ఓయూ

ఎన్‌సీసీ క్యాండిడేట్స్ జాతీయ సేవాల్లో రాణిస్తూ, వివిధ సందర్భాల్లో విపత్తుల వేళా దేశానికి బాధితులు అండగా సేవాలు అందించడం హర్షణీయమని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పుల.లక్ష్మి నారాయణ అన్నారు. ఆదివారం నేషనల్ క్యాండిడెట్స్ కార్ప్ 75వ దినోత్సవం సందర్భంగా 3వ, బెటాలియన్ సైఫాబాద్ కళాశాల ఎన్‌సీసీ విభాగం వారి ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల నుండి ఓయూ ఎన్‌సీసీ గేట్ వరకు ఏర్పాటు చేసిన 5కె రన్ రిజిస్ట్రార్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఓయూలో ల్యాండ్ స్కేప్ చెరువులో ఉన్న వివిధ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. సైఫాబాద్ ఎన్‌సిసి క్యాడేట్స్ సేవాలు స్ఫూర్తిని ప్రశంసలు కురిపించారు. అనంతరం 5కె, రన్‌లో విజేతలకు 5 మందికి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో వివిధ క్యాంపులకు ఎంపిక అక్కడ ప్రతిభ చాటిన క్యాండిడెట్స్‌ను ప్రో.లక్ష్మీ నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తితో తీసుకొని మరింత మంది రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏర్పాట్లు చేసిన డా.పల్నాటి. నరేశ్, అతిథులు గా గురుకులాల సెక్రరేటరీ డా.మల్లయ్య భట్, సైఫాబాద్ ప్రిన్సిపాల్ ప్రొ. లక్ష్మణ్ నాయక్, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్, లెఫ్ట్నెంట్ సంజీవ్, డాక్టర్ అరవింద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ,సిఐ డి. కిషన్ భూంరావు, శ్రీలక్ష్మి, 80మంది క్యాండిడెట్స్ పాల్గొన్నారు.

119 నియోజకవర్గలో కాంగ్రెస్‌కు మద్దతు..



తెలంగాణ యాదవ చైతన్య వేదిక

నవతెలంగాణ-బంజారాహిల్స్

30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల లో ప్రజావసరాలకు అనుగుణంగా ఆరు గ్యారంటీల పథకాలను మేనిఫెస్టో ప్రకటించి ప్రజల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి 119 నియోజకవర్గాల్లో మద్దతు తెలియస్తున్నామని యాదవ చైతన్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యాకల అశోక్ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ తెచ్చిన బీఆర్ఎస్‌కు అధికారమిచ్చం బహుజన బిడ్డలెందరో చేసిన ఆత్మ బలిదానాల వల్ల వచ్చిన తెలంగాణ నేడు ఒక్క కుటుంబానికే లబ్ధి చేకూర్చిందని అశోక్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అసలు రైతుబంధు పథకం లక్ష్యం ఎప్పుడో దారి తప్పిందని, ఈ పథకం చిన్న సన్నకారు, కౌలు రైతుల కంటే వందల ఎకరాల భూస్వాములకు దోచిపెట్టడానికే కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు అర్థమవుతుందని అశోక్ యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్‌కి తమ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న యాదవ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మనవి చేశారు. బీసీ సీఎం అంటూ బిజెపి కొత్త డ్రామాకు తెర తీసిందని, బీసీ కులగణన విషయంలోనూ స్పష్టమైన వైఖరితో బిజెపి లేదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అహరహరం పనిచేసిన బీసీ బిడ్డ, బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, ఇప్పుడు మళ్ళీ బిసి సిఎం నినాదం ఒక రాజకీయ ఎత్తుగడే తప్ప చిత్తశుద్ధితో చేసింది కాదని పేర్కొన్నారు. బిజెపి ఎప్పుడూ అవకాశాలను అగ్రవర్ణాలకు దోచిపెడుతుందని ఉదాహరణ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అడ్డదారిలో బిల్ పాస్ చేసారని ఘాటుగా విమర్శించారు. ఈ దఫా బీఆర్ఎస్ ను ఓడించడంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు ఒక్క తాటిపైకి రావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. సమావేశంలో యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తిలోనూ అంతర్గత ప్రతిభ వుంటుంది

జస్టిస్ బి.శేష శయనా రెడ్డి

నవతెలంగాణ- కల్చరల్



ప్రతి వ్యక్తి లోనూ అంతర్గతం గా ఏదో ప్రతిభ దాగి వుంటుందనీ కృషి పట్టుదల తో వెలుగు లోకి తెవచ్చనీ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేష శయన రెడ్డి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ఆరాధన సాంస్కృతిక సంస్థ నిర్వహణ లో వివిధ తెలుగు చానల్స్ లో ప్రసారం అవుతున్న సీరియల్స్ ఇతర కార్యక్రమాల కళాకారులకు పురస్కారాలుతో పాటు అక్కినేని పేరిట జీవిత సాఫల్య పురస్కారాలు నటులు జీ.వీ. నారాయణ రావు, జే.ఎల్.శ్రీనివాస్, టీ.వీ.న్యూస్ డెస్క్ నిర్వహకులు శ్రీశైలం యాదవ్,ఎం. నాగరాజు ఆంధ్ర ప్రభ ఢిల్లీ బ్యూరో స్వరూపలకు అందజేశారు.ముఖ్య అతిథిగా జస్టిస్ శేష శయన రెడ్డి పురస్కారాలు బహూకరించి అభినందించారు. సినీ దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ టీ.వీ.సీరి యల్స్ లోని కళాకారులకు పెద్ద తెర కళా కారులకు వున్నంత క్రేజ్ వుందని తెలిపారు. సమాజిక సేవకుడు హనుమంత రావు అధ్యక్షత వహించిన సభలో పారిశ్రామిక వేత్త చిల్ల రాజశేఖర రెడ్డి, యువ కళావాహిని లంక లక్ష్మీనారాయణ, వెంకట రెడ్డి,ఇందిర దేవి,కే. విజయ లక్ష్మి పాల్గొనగా సంస్థ నిర్వాహకుడు లోకం కృష్ణయ్య స్వాగతం పలికారు మోహన్ కృష్ణ వ్యాఖ్యానం సముచితంగా వుంది

కరిపె రాజ్ కుమార్
ఆజాదీ కవితా సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్



ఆజాదీ అనేది కొరవడిన సమయంలో మనం ఈరోజు ఆజాదీ కవిత్వాన్ని ఆవిష్కరించుకుంటున్నామని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. సుందర య్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం పాలపిట్ట బుక్స్ సంపాదకులు గుడిపాటి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆనందాచారి ఆజాదీ కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఆజాదీ కవితా సంపుటిని ఆవిష్కరించుకోవడం సమయోచితంగా ఉందని తెలిపారు. కరిపె రాజ్ కుమార్ కవిత్వం మంచి స్పార్క్ ఉన్న కవి అని ప్రశం సించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తంగేడు మాస పత్రిక వర్కింగ్ ఎడిటర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధనరాజు మాట్లాడుతూ కరిపె రాజ్ కుమార్ మంచి చూపు ఉన్న కవి అని అన్నారు. ఈ సభలో ఆజాదీ కవిత్వాన్ని ప్రముఖ విమర్శకులు ఎం. నారాయణ శర్మ ప్రముఖ కవులు కొమ్మవరపు విల్సన్ రావు, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ లోతుగా విశ్లేషిం చారు. ఈ సభలో ప్రము ఖ కవులు తంగిరాల చక్రవర్తి, కొప్పిశెట్టి రఘూన్సీ, దామోదరాచారి, కూర చిదంబరం, అనంతోజు మోహన్ కృష్ణ, దాసరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి పెరుగుతోంది

నవతెలంగాణ-కల్చరల్



శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్నా యువత లో బాలల్లో శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి పెరుగుతోందనీ తెలుగు విశ్వ విద్యాలయం సంగీత శాఖ ఆచార్యులు డాక్టర్ వీ.రాధికా కృష్ణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై రాగ తరంగిణి మ్యూజిక్ స్కూల్ నిర్వహణలో యువ విద్యార్థినులు శాన్వీ త్యాగరాజ కీర్తన సామజ వర గమనాను లయ బద్ధంగా గానం చేయగా అఖిల లక్ష్మీ స్తుతిని శ్రీ లక్ష్మీ వరాహం ను శ్రేష్ట బై రెడ్డి ఎందరో మహా నుభావులు సుస్వరంగా ఆలపించారు. ముగ్గురు కలసి త్యాగరాజ స్వామి కీర్తన నగుమోము కన లేనీ రస స్పోరకంగా పాడారు. ముఖ్య అతిథిగా రాధికా కృష్ణ పాల్గొని గాయకులను గురువు తరంగిణి ప్రతిభ ను ప్రశంసించారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు మాట్లా డుతూ యువత బాలలు శాస్త్రీయ సంగీతం పట్ల ఆసక్తి కలగటం మంచి సమా జ నిర్మాణానికి శుభ సూచకం అన్నారు. సంస్థ స్థాపకులు తరంగిణి నివేదిక సమర్పంచగా అనఘ దత్త రామరాజు వ్యాఖ్యానం సముచితంగా వుంది

ప్రజల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉన్నాం

నవతెలంగాణ బంజారాహిల్స్



రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్, బాలనగర్ వారితో కలసి సంయుక్తంగా అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమా నికి హాజరైన పలువురికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు డా.భార్గవ, ఆప్టోమెట్రిస్టు తస్నీమ్లు ఆధ్వర్యంలో ఎత్తు, బరువు లతో పాటూ బిపి, షుగర్, పల్స్ రేట్, పలు ప్రాథమిక రక్త పరీక్షలు, ఈసిజి లాంటి గుండెకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలతో పాటూ కంటి పరీక్షలు కూడా ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం వైద్య నిపుణులు వైద్య మాట్లాడుతూ నిరంతరం కాలుష్యంతో కూడిన వాతావరణంలో పని చేసే వారు నియమిత కాలంలో ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగినా ఆరోగ్య సమస్య తలెత్తినా స్వీయ వైద్యం చేసుకోకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నిరంతర వ్యాయామం, సరైన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంభించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు రానున్న చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ నిర్వహించడిన ఈ హెల్త్ క్యాంప్‌లో సుమారు 300 మందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు డా. భార్గవ, అప్రోమెట్రిస్టు తస్నీమ్ లతో పాటూ నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, సైదా బి, గోపి, అలి లతో పాటూ క్యాంపు కోఆర్డినేటర్ పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వివాహిత మృతి...

నవతెలంగాణ బంజారాహిల్స్

అనుమానస్పదంగా ఓ వివాహిత మృతి చెందిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు... విష్ణు 35 ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్లో పనిచేస్తూ బంజారహిల్స్‌లోని ఉదయ నగర్ లో అద్దెనివాసంలో ఉంటున్నారు. ఆరు నెలల క్రితం కవిత 20, నాగర్ కర్నూల్ జిల్లా బిజెనేపల్లికి చెందిన యువతి తో విష్ణుకు పెద్దలు కుదిర్చిన వివాహం జరిగింది. బంజారాహిల్స్ లోని ఉదయ నగర్‌లో నివాసంలో ఉంటున్న విష్ణు ఆయన భార్య కవిత అతనిపై అనుమానంతో పలుమార్లు ఆమె కుటుంబ సభ్యులకు తెలిపిన వారు పట్టించుకోవద్దని మందలించారు. తనను అనుమానిస్తుందన్న కక్షతో విష్ణునే హత్య చేశాడని కవిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. కూతురు మృతికి కారణమైన విష్ణుని కఠినంగా శిక్షించాలని కోరారు. సిసి ఫుటేజ్ లో పోలీసులు చూశారని తాను ఉదయం వెళ్ళిపోతే సాయంత్రమే వస్తానని పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
16
సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

బాకారం పోచమ్మ ఆలయంలో పూజలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ పార్టీలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి వినూత్న పద్ధతుల్లో ఎన్నికల ప్రచారం చేపడుతూ విశేషంగా ఆకట్టుకుంటున్నారు. దేవాలయాల్లో తమ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేస్తుండటం విశేషం. రాంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో బాకారం పోచమ్మ దేవాలయంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ ఆ పార్టీ ప్రచార కరపత్రాలను అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజలు చేపట్టారు. అనంతరం పలు ప్రాంతాల్లో నివసించే ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటెయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణు గౌడ్, నురేందర్ రావు, రమణా రెడ్డి, రామకృష్ణారెడ్డి, రజనీకాంత్, అనిల్ రాజ్, సాయి యాదవ్, బబ్లూ యాదవ్, బన్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి మూల విరాట్ పురాతన విగ్రహం మాయం

- దేవాలయ అధికారులు, ప్రధాన పూజారుల పొంతనలేని సమాధానాలు
- శ్రీలక్ష్మినరసింహస్వామి భక్త సమితి నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

శ్రీలక్ష్మినరసింహస్వామి మూలవిరాట్ పురాతన విగ్రహం ఏమైందనేది మిస్టరీగా మారిందని, దేవాలయం అధికారులు, ప్రధాన పూజారులు, ఇతర సిబ్బంది మూలవిరాట్ పురాతన విగ్రహంపై పొంతనలేని సమాధానాలు చెప్తుండడం సందేహాలకు తావిస్తుందని శ్రీలక్ష్మి నరసింహస్వామి భక్త సమితి నిజ నిర్ధారణ కమిటీ వెల్లడించింది. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి భక్త సమితి అధ్యక్షులు ఎస్.ప్రభాకర్‌రెడ్డి, కృష్ణం రాజు మాట్లాడుతూ ఇటీవల తమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ యాదగిరిగుట్టను సందర్శించిందని, అక్కడ విషయాలను పరిశీలించి, నివేదికను సమర్పించిందని తెలిపారు. దీని ప్రకారం సుమారు మూడు అడుగులుగా ఉన్న స్వయంభూ దేవాలయాన్ని 12 ఫీట్ల లోతుకు తవ్వింది నిజమేనని, తమ విచారణలో వెల్లడైనట్లు చెప్పారు. దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా జరిపిన తవ్వకాలలో ఈ మేరకు సంపద బైటపడినట్లుగా భక్తులు, స్థానికులు చెబుతున్నారని పేర్కొన్నారు. అంతా తానై యాదాద్రిని అభివృద్ధి చేసినట్లు చెబుతున్న సీఎం కేసీఆర్ అసలు తవ్వకాలలో బైటపడిన వస్తువులను బాహ్య ప్రపంచానికి ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. దేవాలయంలో విలువైన సంపద బైటపడినందునే నిర్మాణ ప్రక్రియను అంతా గోప్యంగా జరిపించారని, బాలాలయాన్ని దూరంగా ఏర్పాటు చేశారని, పునర్నిర్మాణ పనులను భక్తులు, ప్రజలను చూడకుండా చేశారని తెలిపారు. ఈ సమావేశంలో భక్త సమితి కోశాధికారి మహేశ్వర రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు



- థీమ్ : భారత్ ఏక్ ఆస్తా

నవతెలంగాణ-అంబర్ పేట

ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ సీబీఎస్ఈ, ఎస్ఎస్‌సీ 43వ వార్షిక సాంస్కృతిక దినోత్సవాన్ని నాంపల్లి లలిత కళా తోరణంలో భారత్ – ఏకే ఆస్తా థీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె.సీతారామారావు, వైస్‌చాన్స్ లర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా విద్యా సంస్థలను నడపడం అంత సులువు కాదని, ఈ కార్యక్రమాలను చూసిన ఆయన నెహ్రూ "డిస్కవరీ ఆఫ్ ఇండియా" బుక్ సారాంశాన్ని గుర్తు చేసుకున్నారు. భారత్ ఆధునీ కరణ మార్గంలో మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఆయన యువతలో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. ప్రత్యేక థీమ్‌ను ఎంపిక చేసి అమలు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ అభినందించారు. వైవిధ్యం ఏకత్వం మిళితమైన ప్రదర్శనలతో కూడిన కార్యక్రమాలు ఆహ్వానితులను ఉత్తేజ పరిచాయి. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, వారసత్వం సమ్మిళిత కళాఖండాల ప్రదర్శన, పర్యావరణ రక్షణ పెంపొందించడం పై అవగాహన ప్రదర్శనలతో విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. వివిధ సంస్కృతులకు ప్రాతినిధ్యం వహిస్తూ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించిన విద్యార్థులు తమ ప్రదర్శనల్లో అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి వేద కుమార్ మణికొండ, ఛైర్మన్, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ స్కూల్ యొక్క చీఫ్ పాట్రన్ అధ్యక్షత వహించి, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆసక్తి ఉన్న రంగాలను వారి అభిరుచికి తగ్గ విధంగా బాటలు వేసి వారి నిర్ణీత గమ్యాన్ని చేరుకునే విధంగా తీర్చిదిద్దడం లో భాధ్యత వహించాలని సూచించారు. సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి అవకాశాలను మరింత మెరుగ్గా ఉపయోగించుకో వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి సీతామూర్తి, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ హైదరాబాద్, ఎడ్యుకేషన్ డైరెక్టర్, హైదరాబాద్ సహోదయ స్కూల్స్ క్లస్టర్ చైర్ పర్సన్, అండ్ నృత్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుధాకర్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రత్నశ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నృత్య విభాగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ ప్రార్థన మణికొండ, డైరెక్టర్ కట్ట ప్రభాకర్ కమిటీ సభ్యుడు, యెస్.ధనంజయ, రామంజుల, ప్రిన్సిపల్, ఫహ్మీద షమీం, ప్రధానోపాధ్యురాలు ఫతిమ ఖాజిం, ప్రధానోపాధ్యురాలు, ప్రిప్రైమరీ స్కూల్, శ్రీ సయద్ సాబిర్ , ఫార్మర్ కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



- హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి అవగాహన పెంచుకోవాలని హై కోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని సూచించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.జి.ప్రియదర్శిని మాట్లా డుతూ భగవద్గీత, ఖురాన్, బైబిల్ వలే రాజ్యాంగ గ్రంథం ఇళ్ళలో ఉంచుకోవాలని సూచించారు. రాజ్యాంగంలో స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం పొందుపరిచి ఉన్నాయని, అలాగే ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఉన్నాయని ఆమె వివరించారు. ముఖ్యంగా సమాజంలో అంటరానితనం అంతమొందించడానికి అందరూ పాటుపడాలని కోరారు. అనంతరం రిటైర్డ్ ఐఎఎస్ అధికారి సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దోజీరావు, ట్రస్ట్ అధ్యక్షులు పి.రత్నం, ప్రధాన కార్యదర్శి పి.బాబురావు, ప్రతినిధులు కె.కె.రాజా, ప్రసాద్ రావు, వినోద్, గనుమల జ్ఞానేశ్వర్, టి.పద్మారావు, బాలకృష్ణ, ఎ.వి.పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు నిమ్న జాతులకు దక్కలేదు

వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడిచిన రాజ్యాంగ ఫలా లు నేటి వరకు నిమ్న జాతు లకు దక్కలేదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్‌నగర్, లిబర్టీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాటాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి కుట్రలు చేస్తున్న మోడీ సర్కార్‌ను రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని ఆరోపించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పునాది గల సోషల్ జస్టిస్ సంవిధాన్ ప్రపంచంలోనే అత్యంత ఉత్తమ రాజ్యాంగాన్ని అంబేద్కర్ జాతికి అంకితం చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అమలు చేయడానికి ప్రధానంగా మోడీ సర్కార్ హటావో...సంవిధన్ బచావ్ అనే నినాదంతో తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ భాస్కరరావు, డిబిఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, పార్టీ ముషీరాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ చెక్క శ్యామ్ కుమార్, నాయకులు చిప్పర్తి కరుణాకర్, సుబ్బారావు, మద్దెల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు మీద అవగాహనా ర్యాలీ

- స్కై పౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పైన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించి ఓటు హక్కు గురించి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొదిస్తాం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

నవ తెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ అవినీతి పాలనను అంత మోదిస్తంఅని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. బాగ్ అంబర్ పేట డివిజన్ చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రము ఖ గంగపుత్ర నాయకులు దివిటి రజనీకాంత్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన అంతమొందించేందుకు యువకులు విద్యార్థులు కుల సంఘాలు అందరు ఏకతాటి పైకి వచ్చి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అడుగు అడుగున అడ్డుకుంటున్నారని విమర్శించారు. దివిటి రజనీకాంత్ బీఆర్ఎస్ పార్టీని వీడడం అధికార పార్టీకి పెద్ద దెబ్బ అని గుసగుసలుఈ కార్యక్రమంలో నాయకులు అజయ్ కుమార్ చుక్క జగన్ అక్కినేన రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com


లక్డికాపూల్‌లోని లూథరన్ చర్చిలో ఫాస్టర్స్ చేత ఆశీస్సులు పొందిన ఖైరతాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విజయరెడ్డి. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పి.విజయరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వారు ఆశీస్సులు అందజేశారు. నవతెలంగాణ-హిమాయత్ నగర్

జాతీయ సేవాలో ఓయూ
ఎన్‌సీసీ క్యాండిడేట్స్ సేవలు ఎనలేనివి..

ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణ
ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా 5కె రన్, చెరువు శుభ్రం చేసిన క్యాండిడెట్స్



నవ తెలంగాణ-ఓయూ

ఎన్‌సీసీ క్యాండిడేట్స్ జాతీయ సేవాల్లో రాణిస్తూ, వివిధ సందర్భాల్లో విపత్తుల వేళా దేశానికి బాధితులు అండగా సేవాలు అందించడం హర్షణీయమని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల.లక్ష్మి నారాయణ అన్నారు. ఆదివారం నేషనల్ క్యాండిడెట్స్ కార్ప్స్ 75వ దినోత్సవం సందర్భంగా 3వ, బెటాలియన్ సైఫాబాద్ కళాశాల ఎన్‌సీసీ విభాగం వారి ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల నుండి ఓయూ ఎన్‌సీసీ గేట్ వరకు ఏర్పాటు చేసిన 5కె రన్ రిజిస్ట్రార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఓయూలో ల్యాండ్ స్కేప్ చెరువులో ఉన్న వివిధ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. సైఫాబాద్ ఎన్‌సిసి క్యాడేట్స్ సేవాలు స్ఫూర్తిని ప్రశంసలు కురిపించారు. అనంతరం 5కె, రన్‌లో విజేతలకు 5 మందికి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో వివిధ క్యాంపులకు ఎంపిక అక్కడ ప్రతిభ చాటిన క్యాండిడెట్స్‌ను ప్రొ.లక్ష్మీ నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తితో తీసుకొని మరింత మంది రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏర్పాట్లు చేసిన డా.పల్నాటి. నరేశ్, అతిథులు గా గురుకులాల సెక్రరేటరీ డా.మల్లయ్య భట్, సైఫాబాద్ ప్రిన్సిపాల్ ప్రొ. లక్ష్మణ్ నాయక్, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్, లెఫ్టినెంట్ సంజీవ్, డాక్టర్ అరవింద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ,సిఐ డి. కిషన్ భూంరావు, శ్రీలక్ష్మి, 80మంది క్యాండిడెట్స్ పాల్గొన్నారు.

119 నియోజకవర్గలో కాంగ్రెస్‌కు మద్దతు..



తెలంగాణ యాదవ చైతన్య వేదిక

నవతెలంగాణ-బంజారాహిల్స్

30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల లో ప్రజావసరాలకు అనుగుణంగా ఆరు గ్యారంటీల పథకాలను మేనిఫెస్టో ప్రకటించి ప్రజల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి 119 నియోజకవర్గాల్లో మద్దతు తెలియస్తున్నామని యాదవ చైతన్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యాకల అశోక్ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ తెచ్చిన బీఆర్ఎస్‌కు అధికారమిచ్చం బహుజన బిడ్డలెందరో చేసిన ఆత్మ బలిదానాల వల్ల వచ్చిన తెలంగాణ నేడు ఒక్క కుటుంబానికే లబ్ధి చేకూర్చిందని అశోక్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అసలు రైతుబంధు పథకం లక్ష్యం ఎప్పుడో దారి తప్పిందని, ఈ పథకం చిన్న సన్నకారు, కౌలు రైతుల కంటే వందల ఎకరాల భూస్వాములకు దోచిపెట్టడానికే కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు అర్థమవుతుందని అశోక్ యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్‌కి తమ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న యాదవ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మనవి చేశారు. బీసీ సీఎం అంటూ బిజెపి కొత్త డ్రామాకు తెర తీసిందని, బీసీ కులగణన విషయంలోనూ స్పష్టమైన వైఖరితో బిజెపి లేదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అహరహరం పనిచేసిన బీసీ బిడ్డ, బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, ఇప్పుడు మళ్ళీ బిసి సిఎం నినాదం ఒక రాజకీయ ఎత్తుగడే తప్ప చిత్తశుద్ధితో చేసింది కాదని పేర్కొన్నారు. బిజెపి ఎప్పుడూ అవకాశాలను అగ్రవర్ణాలకు దోచిపెడుతుందని ఉదాహరణ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అడ్డదారిలో బిల్ పాస్ చేసారని ఘాటుగా విమర్శించారు. ఈ దఫా బీఆర్ఎస్ ను ఓడించడంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు ఒక్క తాటిపైకి రావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. సమావేశంలో యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తిలోనూ అంతర్గత ప్రతిభ వుంటుంది

జస్టిస్ బి.శేష శయనా రెడ్డి

నవతెలంగాణ- కల్చరల్



ప్రతి వ్యక్తి లోనూ అంతర్గతం గా ఏదో ప్రతిభ దాగి వుంటుందనీ కృషి పట్టుదల తో వెలుగు లోకి తెవచ్చనీ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేష శయన రెడ్డి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ఆరాధన సాంస్కృతిక సంస్థ నిర్వహణ లో వివిధ తెలుగు చానల్స్ లో ప్రసారం అవుతున్న సీరియల్స్ ఇతర కార్యక్రమాల కళాకారులకు పురస్కారాలుతో పాటు అక్కినేని పేరిట జీవిత సాఫల్య పురస్కారాలు నటులు జీ.వీ. నారాయణ రావు, జే.ఎల్.శ్రీనివాస్, టీ.వీ.న్యూస్ డెస్క్ నిర్వహకులు శ్రీశైలం యాదవ్,ఎం. నాగరాజు ఆంధ్ర ప్రభ ఢిల్లీ బ్యూరో స్వరూపలకు అందజేశారు.ముఖ్య అతిథిగా జస్టిస్ శేష శయన రెడ్డి పురస్కారాలు బహూకరించి అభినందించారు. సినీ దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ టీ.వీ.సీరి యల్స్ లోని కళా కారులకు పెద్ద తెర కళా కారులకు వున్నంత క్రేజ్ వుందని తెలిపారు. సమాజిక సేవకుడు హనుమంత రావు అధ్యక్షత వహించిన సభలో పారిశ్రామిక వేత్త చిల్ల రాజశేఖర రెడ్డి, యువ కళావాహిని లంక లక్ష్మీనారాయణ, వెంకట రెడ్డి,ఇందిర దేవి,కే. విజయ లక్ష్మి పాల్గొనగా సంస్థ నిర్వ్యాహకుడు లోకం కృష్ణయ్య స్వాగతం పలికారు మోహన్ కృష్ణ వ్యాఖ్యానం సముచితంగా వుంది

కరిపె రాజ్ కుమార్ ఆజాదీ కవితా సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్



ఆజాదీ అనేది కొరవడిన సమయంలో మనం ఈరోజు ఆజాదీ కవిత్వాన్ని ఆవిష్కరించుకుంటున్నామని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం పాలపిట్ట బుక్స్ సంపాదకులు గుడిపాటి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆనందాచారి ఆజాదీ కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఆజాదీ కవితా సంపుటిని ఆవిష్కరించుకోవడం సమయోచితంగా ఉందని తెలిపారు. కరిపె రాజ్ కుమార్ కవిత్వం మంచి స్పార్క్ ఉన్న కవి అని ప్రశం సించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తంగేడు మాస పత్రిక వర్కింగ్ ఎడిటర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధనరాజు మాట్లాడుతూ కరిపె రాజ్ కుమార్ మంచి చూపు ఉన్న కవి అని అన్నారు. ఈ సభలో ఆజాదీ కవిత్వాన్ని ప్రముఖ విమర్శకులు ఎం. నారాయణ శర్మ ప్రముఖ కవులు కొమ్మవరపు విల్సన్ రావు, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ లోతుగా విశ్లేషిం చారు. ఈ సభలో ప్రము ఖ కవులు తంగిరాల చక్రవర్తి, కొప్పిశెట్టి రఘాన్సీ, దామోదరాచారి, కూర చిదంబరం, అనంతోజు మోహన్ కృష్ణ, దాసరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి పెరుగుతోంది

నవతెలంగాణ-కల్చరల్



శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్నా యువత లో బాలల్లో శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి పెరుగుతోందనీ తెలుగు విశ్వ విద్యాలయం సంగీత శాఖ ఆచార్యులు డాక్టర్ వీ.రాధికా కృష్ణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై రాగ తరంగిణి మ్యూజిక్ స్కూల్ నిర్వహణలో యువ విద్యార్థినులు శాన్వీ త్యాగరాజ కీర్తన సామజ వర గమనాను లయ బద్ధంగా గానం చేయగా అఖిల లక్ష్మీ స్తుతిని శ్రీ లక్ష్మీ వరాహం ను శ్రేష్ట బై రెడ్డి ఎందరో మహా నుభావులు సుస్వరంగా ఆలపించారు. ముగ్గురు కలసి త్యాగరాజ స్వామి కీర్తన నగుమోము కన లేనీ రస స్ఫోరకంగా పాడారు. ముఖ్య అతిథిగా రాధికా కృష్ణ పాల్గొని గాయకులను గురువు తరంగిణి ప్రతిభ ను ప్రశంసించారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు మాట్లా డుతూ యువత బాలలు శాస్త్రీయ సంగీతం పట్ల ఆసక్తి కలగటం మంచి సమా జ నిర్మాణానికి శుభ సూచకం అన్నారు. సంస్థ స్థాపకులు తరంగిణి నివేదిక సమర్పించగా అనఘ దత్త రామరాజు వ్యాఖ్యానం సముచితంగా వుంది

ప్రజల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉన్నాం

నవతెలంగాణ బంజారాహిల్స్



రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్, బాలనగర్ వారితో కలసి సంయుక్తంగా అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమా నికి హాజరైన పలువురికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు డా.భార్గవ, ఆప్టోమెట్రిస్టు తస్నీమ్ల ఆధ్వర్యంలో ఎత్తు, బరువు లతో పాటూ బిపి, షుగర్, పల్స్ రేట్, పలు ప్రాథమిక రక్త పరీక్షలు, ఈసిజి లాంటి గుండెకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలతో పాటూ కంటి పరీక్షలు కూడా ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం వైద్య నిపుణులు వైద్య మాట్లాడుతూ నిరంతరం కాలుష్యంతో కూడిన వాతావరణంలో పని చేసే వారు నియమిత కాలంలో ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగినా ఆరోగ్య సమస్య తలెత్తినా స్వీయ వైద్యం చేసుకోకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నిరంతర వ్యాయామం, సరైన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంభించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు రానున్న చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ నిర్వహించడిన ఈ హెల్త్ క్యాంప్‌లో సుమారు 300 మందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు డా. భార్గవ, ఆప్రోమెట్రిస్టు తస్నీమ్ లతో పాటూ నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, సైదా బి, గోపి, అలి లతో పాటూ క్యాంపు కోఆర్డినేటర్ పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వివాహిత మృతి...

నవతెలంగాణ బంజారాహిల్స్

అనుమానస్పదంగా ఓ వివాహిత మృతి చెందిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు... విష్ణు 35 ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్లో పనిచేస్తూ బంజారహిల్స్‌లోని ఉదయ నగర్ లో అద్దెనివాసంలో ఉంటున్నారు. ఆరు నెలల క్రితం కవిత 20, నాగర్ కర్నూల్ జిల్లా బిజెనేపల్లికి చెందిన యువతి తో విష్ణుకు పెద్దలు కుదిర్చిన వివాహం జరిగింది. బంజారాహిల్స్ లోని ఉదయ నగర్‌లో నివాసంలో ఉంటున్న విష్ణు ఆయన భార్య కవిత అతనిపై అనుమానంతో పలుమార్లు ఆమె కుటుంబ సభ్యులకు తెలిపిన వారు పట్టించుకోవద్దని మందలించారు. తనను అనుమానిస్తుందన్న కక్షతో విష్ణునే హత్య చేశాడని కవిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. కూతురు మృతికి కారణమైన విష్ణుని కఠినంగా శిక్షించాలని కోరారు. సిసి ఫుటేజ్ లో పోలీసులు చూశారని తాను ఉదయం వెళ్ళిపోతే సాయంత్రమే వస్తానని పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం.



ఆడబిడ్డలకు అండ ఐద్వా

పోరాట విజయాలు

- సమస్యలతో సహవాసం
- మహిళలతో మమేకం
- వెరసీ మహిళా కమిషన్ నియామకం
- పోరుబాటలో 'ఆమె' కోసం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

'స్త్రీ'యే సృష్టికి మూలం. మనం నేతలపై పడ్డమరుక్షణం నుంచి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందరిని కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తన వారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసే మహిళా మూర్తులు నేడు ఎందరో. ఆడపిల్ల కాదు..ఆడపులి అని నిరూపించే ఘటనలు ఎన్నో. కుటుంబ భారాన్ని మోస్తుంది. బీజేపీ పాలనలో పురుషాధిక్య సిద్ధాంతం మహిళల్ని వంటింటికి కుందేళ్లుగా పరిగణిస్తున్నారు. ఈ స్థితిలో వారికి నిరంతరం అండగా నిలుస్తూ అక్కున చేర్చుకుంటున్నదే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా). ఆమె తరపున రణనినాదం చేస్తూ పిడికిలి బిగిస్తున్నది ఐద్వా తెలంగాణ కమిటీ. ఒక్కటేమిటీ, ఎన్నో సమస్యలపై మేమున్నామంటూ ముందుకు వచ్చి ధైర్యాన్నిస్తున్నది. ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తున్నది. గత ఐదేండ్ల కాలంలో అనేక పోరాటాలు, ఉద్యమాలకు ఊపిరి పోసింది. తెగించి నిలబడింది. అసువులు బాసిన అభాగినుల కుటుంబాలకు అండగా ఉండి న్యాయం కోసం కదంతొక్కుతోంది. ఎన్నో సమస్యలు, మరేన్నో పరిష్కారాలతో ఐద్వా ఆమె కోసం నిరంతరం పరితపిస్తున్నది. పరుగులు పెడుతున్నది.

దేశంలో ప్రస్తుతం 33 శాతం రిజర్వేషన్ల బిల్లుపై చర్చ అంతాఇంతా కాదు. దీనికోసం ఏండ్లతరబడి గళాన్ని విప్పుతూనే ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ తదితర సామాజిక తరగతుల మహిళలనే కాకుండా అందరికీ ఆసరాగా ఉంటున్నది.

ఓంటరి మహిళలకు చేదోడు,వాదోడుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నది. ఆదరిస్తున్నది. సమస్యలపై రాజ్యాంగ వ్యవస్థలు, సంస్థలతో న్యాయం కోసం ఉద్యమిస్తున్నది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకై అనేక కార్యక్రమాలు చేసింది. అంతెందుకు నిన్నమొన్న ఢిల్లీ సరిహద్దుల్లో రైతు ఉద్యమంలాగే మహిళా రెజ్లర్ల కోసం చేయందించింది. అణువణువునా అండగా ఉంది. ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

మహిళా కమిషన్ నియామకం

తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఉమ్మడి రాష్ట్రంలోని పాత మహిళా కమిషనే కొనసాగింది. ఆ పదవీకాలం ముగిసిన తర్వాత కొత్త నియామకం లేదు. అలాగే కేసీఆర్ మంత్రివర్గంలో మహిళలకు చోటులేదు. దీని కోసం ఐద్వా గొంతును సవరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆ రాష్ట్ర కమిటీ గర్జించింది. అన్ని జిల్లాల్లో ఆందోళనకు పూనుకుంది. రిలే నిరాహార దీక్షలకు దిగింది. వరుసగా 26 రోజులు ఉద్యమించింది. కమిషన్ చైర్‌పర్సన్‌ను ప్రకటించేవరకు ఆందోళనను విరమించేది లేదన్నట్టుగా నిరసనలు చేసింది. హైదారాబాద్‌లోని ఇందిరాపార్క్ ముందు బైఠాంచింది. అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు ధర్నాలు జరిపింది. చివరకు అసెంబ్లీలో చర్చకు దారితీసింది.ప్రభుత్వం మెడలు వంచింది. ఫలితంగా గులాబీ సర్కారు దిగొచ్చింది. మహిళా కమిషన్ తెలంగాణ చైర్‌పర్సన్‌గా సునీతా లక్ష్మారెడ్డిని నియమించింది.

ఇది ప్రభుత్వంపై ఐద్వా సాధించిన విజయం. అలాగే కేసీఆర్ ప్రభుత్వం తొలి ఐదేండ్ల కాలంలో మహిళా మంత్రులే లేరు. ఐద్వా కార్యాచరణ ఫలితంగా ఇప్పుడు ఇద్దరు మహిళలకు మంత్రులుగా సమాజానికి సేవలందించే అవకాశం చిక్కింది.

నిలువనీడ కోసం..

మనిషికి కావాల్సిన సాధారణ అవసరాలైన కూడు, గూడు, గుడ్డ. అందులో గూడు కోసం 'ఐద్వా'గా ప్రజాసంఘాల పోరాట వేదికతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా



పనిచేసింది. అన్ని జిల్లాల్లో బస్సుయాత్ర చేపట్టింది. నిలువనీడలేని పేదలను పరామర్శించింది. మహిళ ఇబ్బందులు, కష్టాలను స్పృశించింది. ప్రభుత్వం ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇస్తామని ప్రకటిచేంతవరకూ పోరాడింది.

బలిదానాలకు వ్యతిరేకంగా..

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అవకతవకలు జరిగాయనే కారణంతో రాష్ట్రవ్యాప్తంగా 16 మంది విద్యార్థుల ఆత్మబలిదానం చేసుకున్న ఘటనలు ఇప్పటికీ కండ్లల్లో కదలాడుతూనే ఉన్నాయి. మరీ తల్లుల పరిస్థితి ఏంటి ? గ్లోబరినా సంస్థ పనిపట్టేవరకు వెనుదీయకుండా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐతో కలిసి ఉద్యమించింది. ఆ సంస్థతో ఉన్న ఒప్పందాన్ని రద్దుచేయించింది. కేసులు పెట్టించింది.

ఆస్పత్రులపై సర్వే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తోపాటు జిల్లాల్లో స్థానిక ఆస్పత్రులపై డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐతో కలిసి ప్రత్యేకంగా సర్వే చేపట్టింది. కనీస వసతుల్లేని సంగతిని గుర్తించింది. వైద్యం అందని పరిస్థితిని ఎజెండా చేసింది. వైద్య,ఆరోగ్యశాఖలో మూడో వంతు ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వానికి చెప్పింది. బస్తీదవఖానాలు ఏర్పాటుకు కారణమైంది. పీహెచ్‌సీలో 50 రకాల వైద్యపరీక్షలు చేయడానికి పోరుసల్పింది. కరోనాకాలంలో గర్భిణిల కోసం కోట్లాడింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల సందర్భంగా ఇబ్రహీంపట్నం ఆస్పత్రిలో నలుగురు మహిళలు చనిపోయిన ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేసేవరకూ పోరాడింది. లాక్‌డౌన్ కాలంలో పౌరసేవలు అందించింది. దాదాపు 176 క్వింటాళ్ల బియ్యం, 1230 క్వింటాళ్ల కూరగాయలు, 10 వేల మాస్కులు, ఇతరాలు సైతం పంపిణీ చేసింది.

పసిపాప..అమ్మాయి..అమ్మ

రాష్ట్రంలో మహిళలపై చోటుచేసుకున్న దారుణాలు, అఘాయిత్యాలు అన్నీ ఇన్నీ కావు. ఒకచోట పసిపాప, మరోచోట అమ్మాయి, ఇంకోచోట అమ్మ అమ్మమ్మలపై జరిగిన లైంగికదాడుల ఘోరాలు అనేకం. ఒకటిరెండు కాదు, ఎన్నో, ఎన్నెన్నో. వయస్సులో తేడానే తప్ప, ఎక్కడైనా కామాంధుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న అబలల కష్టాలు వర్ణనాతీతం. హాజీపూర్, హన్మకొండ, అమీన్‌పూర్, యాదాద్రి తదితర అమానవీయ దుర్ఘటనలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవే. వాటిపై ఐద్వా అవిరళ పోరాటం సాగించింది. ఒక్కో ఘటనపై సామాజిక ఉద్యమాలు చేస్తూ న్యాయస్థానాల్లోనూ బాధితులకు అండగా నిలబడింది. చట్టం ద్వారా బాధితులకు భరోసా కల్పించింది. అంతేందుకు బిల్కిస్‌బానో కేసులోనూ, కాశ్మీర్‌లో జరిగిన ఘటనలకు సంఘీభావాన్ని తెలియజేసింది. ఇకపోతే ఐద్వా అదాలత్, ఎన్నార్సీ-ఎన్పీఆర్, ఆర్టికల్ 370 రద్దు, పరువుహత్యలపై పోరాడింది. ఇలా అనేక పోరాటాలు, ఉద్యమాలు ద్వారా ఐద్వా మహిళల కోసం గొంతెత్తి గళం వినిపిస్తున్నది. అన్యాయాన్ని అడ్డుకునేందుకు నిరంతర ప్రయత్నం చేస్తున్నది.

నిరంతరం అండగా ఉంటాం

రాష్ట్రంలో మహిళల పట్ల అనేక దారుణాలు జరుగుతున్నాయి. లైంగిక దాడులతోపాటు నిత్యం అవమానాలకు గురవుతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు అన్నిచోట్లా ఈ అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్నాయి. సాంఘీక దురాచారాలు, మూఢనమ్మకాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. మంచి, చెడుల విషయంలో మహిళలతోపాటు పురుషులకు అవగాహన అవసరం. అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలి. ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా అదాలత్ పేర కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. సామాజిక అవగాహన కార్యక్రమాలు సైతం చేపడుతున్నాం.

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అరుణజ్యోతి
ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి

ఛత్తీస్‌గఢ్‌లా ఇక్కడా గ్యారంటీలను అమలు చేస్తాం..

- కేసీఆర్ తెలంగాణను అప్పుల్లోకి నెట్టారు : ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బఘేల్



నవతెలంగాణ - కరీంనగర్/కాజీపేట

ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం గ్యారంటీలను అమలు చేస్తోందని.. అలాగే తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో, వరంగల్ జిల్లా కాజీపేటలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సభల్లో ఆయన ప్రసంగించారు. ప్రధాని మోడీకి బీఆర్ఎస్, ఎంఐఎం బీటీమ్ అని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గిఫ్ట్‌గా ఇవ్వాలని ఓటర్లను కోరారు.

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను దోచుకొని పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ప్రజలను దోచుకుంటున్న ఆ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రజలపై భారాలు వేస్తూ ఆస్తులు కూడపెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని, ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మతోన్మాద బీజేపీ, ఎంఐఎం, జనసేనలను ఓడించండి

- సామ్యవాద, ప్రజాస్వామిక, లౌకిక శక్తులను గెలిపించాలి : ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ, ఎంఐఎం, జనసేన పార్టీలను ఓడించి, సామ్యవాద, లౌకిక శక్తులను గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సామ్యవాద, లౌకిక శక్తుల ఓట్ల చీలిక నివారించేందుకే ఎన్నికల్లో ఆప్ పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ దినోత్సవం, ఆప్ 11వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఆప్ జెండాను ఆవిష్కరించారు. 11 ఏండ్లలో అనేక అవరోధాలను అధిగమించి ఆప్ జాతీయ పార్టీగా ఎదిగిందన్నారు. బీజేపీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు, విభజన రాజకీయాల కారణంగా రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మతతత్వాన్ని పెంచి పోషించడం వల్లే ఉగ్రవాదం పెరుగుతుందనీ, ఇందుకు ముంబయి ఉగ్ర దాడులే ఉదాహరణ అని, మతతత్వాన్ని అణిచివేస్తే ఉగ్రవాదం వేర్లు తెగుతాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బలపడకుండా ఆప్ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య, అందరికీ ఉచిత వైద్యం, ఉచిత తాగునీరు, ఉచిత విద్యుత్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, సీనియర్ సిటీజన్లకు ఉచితంగా తీర్థయాత్రలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిర్మూలన తదితర సేవలనందించిన ఆప్‌ను ఢిల్లీ ప్రజలు మూడో సారి అధికారంలోకి తెచ్చారని తెలిపారు. బీజేపీ హయంలో సీబీఐ, ఈడీలు మూడు వేల కేసులు నమోదు చేస్తే 23 మందికి మాత్రమే శిక్ష పడిందని తెలిపారు. మిగిలిన వారిలో పలువురు బీజేపీలో చేరిన తర్వాత వారి కేసులు మాఫీ చేసి వారికి మరింత పెద్ద రాజకీయ పదవులిచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు మొహమ్మద్ మజీద్, సోలొమన్ రాజు, డాక్టర్ అన్సారీ, అధికార ప్రతినిధి వినయ్ రెడ్డి, జావీద్ షరీఫ్, ఫణి భూషణ్, పరీక్షణ్ రాజ్, నేతలు మోమిన్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు చూసి మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగిత్యాల, వేములవాడ, దుబ్బాక, ఖానాపూర్ నియోజకవర్గాలలో ఆదివారం జరిగిన ప్రజాఆశీర్వాద సభల్లో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజాసామ్య పరిణితితో ఓట్లు వేస్తారని, ఇక్కడా అలాంటి వాతావరణమే రావాలని అన్నారు. తనకు పదవులపై ఆశలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన దానికంటే మించిన పదవి ఏముంటుందన్నారు. పేదరికం లేని తెలంగాణను చూడాలన్నదే తన కోరిక అని, ఆ దిశగా రాష్ట్రాన్ని బాగు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఎవరూ వరుసగా పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగలేదని, తాను మాత్రమే ఉన్నానని తెలిపారు. కేరళలో మాదిరిగా వందశాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా తెలంగాణను తయారు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు.. అసలు ఆ రాజ్యంలో కరువు కాటకాలే తప్ప జనాలకు ఒరిగిందేమిటో చెప్పాలన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలోనే తన పెండ్లి జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే రమేష్‌బాబు నిజాయితీపరుడని, అయినా ఆయనపై కోర్టులో ఉన్న దిక్కుమాలిన కేసు మూలంగా ఆయన స్థానంలో విద్యావంతుడు లక్ష్మినర్సింహారావుకు అవకాశం ఇచ్చామని తెలిపారు.

రైతుబంధు పదాన్ని పుట్టించిందే కేసీఆర్. కాంగ్రెస్‌ది భూమాత కాదు.. భూ మేత. రఘునందన్‌కు ఏకాణా పైసా తెల్వదు. ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజల ఆయుధం. ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి. దుబ్బాక అభివృద్ధి నేను చూసుకుంటా' అని సీఎం కేసీఆర్ అన్నారు. 'దుబ్బాకను కాపాడే అవసరం ఉందనే కొత్త ప్రభాకర్ రెడ్డిని నిలబెట్టా. ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే నెలలోపే ఆర్డీఓ ఆఫీసు, రింగ్ రోడ్డు, కళాశాలను మంజూరు చేస్తా' అని అన్నారు. ఉప ఎన్నికల్లో నేను రాలే.. అందుకే ఓడిపోయాం.. నేను వచ్చుంటే రఘునందన్ పని హౌడిషిపోవు.. నోటికి వచ్చిన వాగ్దానాలు ఇచ్చి 'ఏకాణా పని చేయలేదని ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై నిప్పులు చెరిగారు. మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటేస్తే గోసపడతామన్నారు. కాంగ్రెస్ రూపొందించిన ఆరు గ్యారెంటీలను నమ్మి వారికి ఓటేస్తే మోసపోతారని ఖానాపూర్‌లో సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఓటు వేసేటప్పుడు ఆగమాగం కావద్దని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దేశంలో రైతుబంధును పుట్టించింది తానేనని గుర్తుచేశారు..

నెంబర్‌వన్ స్టేట్‌గా చేస్తాం..

- అవినీతిపై విచారణ జరిపి కేసీఆర్‌ను జైల్లో పెడతాం : విజయసంకల్ప సభల్లో అమిత్‌షా



నవతెలంగాణ-భువనగిరి/ ములుగు

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి, ములుగు జిల్లాల్లో సకల జనుల విజయ సంకల్ప సభల్లో ఆయన ప్రసంగించారు. యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి ప్రాంతానికి వచ్చినందుకు ఎంతో అదృష్టవంతుడిన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే భువనగిరి ఖిల్లాను రూ.25 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ ప్రక్షాళన కూడా చేస్తామని చెప్పారు. అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తమ ఓటు ద్వారా గద్దె దింపాలని కోరారు. భూదాన్ పోచంపల్లిలో వినోబాబావే భూదానోద్యమం చేస్తే.. ఇప్పుడు కేసీఆర్ భూకబ్జా ఉద్యమం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములను కేసీఆర్ కబ్జా చేశారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే కేసీఆర్ అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి జైలులో పెడ్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు జాతీయహోదా విషయంలో కేసీఆర్ ఎన్నడూ ప్రధాని మోడీని కలవలేదని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కేసీఆర్‌కు వేసినట్టేనన్నారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.పథకాల పేరుతో వేలకోట్లు ముంచిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని ములుగులో అమిత్‌షా అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే జాతీయ గిరిజన యూనివర్సిటీకి భూమి ఇస్తామని, రూ.300 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను ప్రధాని మోడీ ఇస్తుంటే సీఎం కేసీఆర్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ఏజెన్సీలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తామని చెప్పారు. ఈ సభల్లో బీజేపీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్, ములుగు అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు

- కాంగ్రెస్‌తోనే కరెంట్ కష్టాలు
- రేవంత్ రెడ్డికి రెండు చోట్లా ఓటమి ఖాయం
- సునీతారెడ్డిని గెలిపిస్తే నర్సాపూర్‌ను ఐటీ హబ్‌గా మారుస్తా :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ- నర్సాపూర్/గంభీరావుపేట/ ఎల్లారెడ్డిపేట/ వీర్నపల్లి

"కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు మొదలవుతాయి.. రేవంత్‌రెడ్డికి రెండు చోట్లా ఓటమి ఖాయం.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే జనవరిలో కొత్త రేషన్ కార్డులు ఇస్తాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్, సిరిసిల్ల నియోజకవర్గంలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో రోడ్ షోల్లో ఆయన ప్రసంగించారు.

2014 కంటే ముందు కరెంటు కోసం ఎన్నో కష్టాలు పడ్డామని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కష్టాలు తొలగిపోయాయని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న ప్రధానమంత్రి మోడీ మాటలు ఎక్కడా అని ప్రశ్నించారు. రైతుబంధు దుబారా అన్న రేవంత్‌రెడ్డి మాటలను అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణకు నష్టం చేసిన వాళ్లు ఇప్పుడు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని, అలాంటి వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్డ్ భూములను పట్టా భూములుగా మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జోన్‌లో ఉన్న నర్సాపూర్‌ను చార్మినార్ జోన్‌లోకి మారుస్తామన్నారు. నర్సాపూర్ టికెట్ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బీసీ బిడ్డ గొంతు కోసి డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్, కామారెడ్డి రెండు స్థానాల్లోనూ ఓటమి చెందడం ఖాయం అన్నారు. పనిమంతురాలైన సునితారెడ్డిని మీ ముందు ఉంచామని, ఆమెను భారీ మెజారిటీతో గెలిపిస్తే నర్సాపూర్‌ను ఐటీ హబ్‌గా మార్చడంతోపాటు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత జనవరి నెలలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ చెప్పారు. రేషన్ కార్డులున్న అందరికీ సన్న బియ్యం ఇస్తామన్నారు. పోడు రైతులకు హక్కు పత్రాలు ఇస్తామన్నారు. బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.

రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, సాధించిన ప్రగతని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో ఏర్పాట్లలో ఎల్ఈడీ స్క్రీన్ అమరుస్తున్న సమయంలో కుప్పకూలి బిగించే వారిపై పడింది. పలువురికి గాయాలయ్యాయి.

జనవరిలో గల్ఫ్ పాలసీ -మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రం నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారికోసం ప్రత్యేకంగా గల్ఫ్ పాలసీని తీసుకొస్తామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు ప్రకటించారు. అధికారంలోకి రాగానే జనవరిలో ఆ పాలసీని అమల్లోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రధానంగా గల్ఫ్ లో ఉపాధి కోసం వెళ్ళిన వారికి సైతం గల్ఫ్ బీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. రైతు బీమా మాదిరే రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు కూడా బీమా అందిస్తామని తెలిపారు.

ఈ బీమా పథకం కింద రూ. ఐదు లక్షల బీమా కవరేజ్ ప్రతి ఒక్క వ్యక్తికి అందుతుందని తెలిపారు. దీంతోపాటు గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమల్లోకి తెస్తామని వివరించారు. ఈ మేరకు కేటీఆర్ ఒక ప్రకటన చేశారు.

కర్నాటక రండి... వాస్తవాలు తెలుసుకోండి...

సీఎం కేసీఆర్‌కు కర్నాటక సీఎం సిద్ధ రామయ్య సూచన

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కర్నాటక ప్రభుత్వంపైనా, ఐదు గ్యారంటీలపై తెలంగాణ సీఎం కేసీఆర్, ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం సిద్ధ రామయ్య విమర్శించారు. కర్నాటకకు రండి...వాస్తవాలు తీసుకోండి అని సీఎం కేసీఆర్‌ను కోరారు. కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు జరిపామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఆ రాష్ట్ర మంత్రులు బోస్‌రాజు, లక్ష్మి, నాగేంద్ర, తెలంగాణ సీనియర్ నేత వీ. హనుమంతరావుతో కలిసి ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేయలేదంటూ కేసీఆర్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అందులో వాస్తవం లేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి క్యాబినెట్‌లోనే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. శక్తి యోజన ద్వారా మొదటి గ్యారంటీ పథకాలను జూన్ 11న అమలు చేశామన్నారు.

రోజుకు 62 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని వివరించారు.తన భార్యతోపాటు మహిళా మంత్రులు కూడా ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఎన్నికల కోసం అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. కానీ ఇతరులు ఎందుకు ఇలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కర్నాటకకు బియ్యం ఇవ్వకపోవడం వల్ల ఒక్కో కేజీకి 34 రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకాన్ని జులై నుంచి అమలు చేస్తున్నట్టు తెలిపారు. దీని ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలిపారు. యువనిధి ద్వారా వచ్చే జనవరి నుంచి నిరుద్యోగులకు రూ. 3వేలు అందిస్తామన్నారు. ఇచ్చిన 165 హామీల్లో ..158 ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. గతంలో బీజేపీ ఇచ్చిన 600 హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజలను ఎప్పుడు మోసం చేయదనీ, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని చెప్పారు. కర్నాటక దివాళా తీస్తుందన్న వాదనల్లో వాస్తవం లేదన్నారు. తమకు డబ్బులకు కొదవ లేదన్నారు. రాష్ట్రంలో నూటికి నూరుశాతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కర్నాటక బీజేపీపై 40 శాతం కమిషన్ ఆరోపణ కాంగ్రెస్ ది కాదనీ, అది కాంట్రాక్టర్లు చేసిందన్నారు. వాటిపై కాంగ్రెస్ సర్కారు విచారణ జరుపుతుందన్నారు.

సోనీ బీబీసీ ఎర్త్ ఫీల్ అలైవ్ అవర్స్ 7వ ఎడిషన్ ప్రారంభం



నవతెలంగాణ - హైదరాబాద్

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సోనీ బీబీసీ ఎర్త్ ఫీల్ అలైవ్ అవర్స్ ఏడవ ఎడిషన్, విజ్ఞానం, అన్వేషణ ఉత్కంఠభరితమైన ప్రయాణంలో లీనమవడానికి సిద్ధంగా ఉండండి. అత్యుత్తమ పిల్లల క్విజ్ పోటీ విజయవం తంగా తిరిగి వస్తుంది. జాతీయ క్విజ్ పోటీకి ప్రవేశం ఇప్పటికే ప్రారంభమై నందున యువ మనస్సుల నిరీక్షణకు అవధులు లేవు. మునుపటి ఎడిషన్‌లో, సోనీ బీబీసీ ఎర్త్ ఫీల్ అల్కైవ్ అవర్స్ వారి క్విజ్ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి యువ మేధావుల కోసం లాంచింగ్ ప్యాడ్‌ను అందించింది, దేశవ్యాప్తంగా క్విజ్ కోసం 2000కు పైగా రిజిస్ట్రేషన్‌ల విస్మయపరిచే ప్రతిస్పందనను పొందింది. ఈ సంవత్సరం, ఛానల్ వాటాలను పూర్తిగా కొత్త స్థాయికి ఎలివేట్ చేసింది. క్విజ్ పోటీలో వ్యక్తిగతంగా పాల్గొనడానికి వీలు కల్పిస్తుంది.

రాజ్‌భవన్‌లో రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్ భవన్ లో మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్, అధికారులు, సిబ్బంది పాల్గొని రాజ్యాంగ పీఠికను పఠించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

సంధి వేళా.. ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

- వెస్ట్‌బ్యాంక్‌పై దాడి ..8 మంది పౌరులు మృతి

గాజా స్ట్రిప్ : కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒకవైపు కొనసాగుతుండగానే...సంధి కాలంలోనూ ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో ఊగిపోయింది. శరణార్థి శిబిరాలను, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకొని నెతన్యాహూ సైన్యం దాడులకు పాల్పడింది. శని, ఆదివారాల్లో 24 గంటల పాటు సాగిన ఇజ్రాయిల్ కాల్పుల్లో వెస్ట్‌బ్యాంక్ ప్రాంతంలో 8 మంది సాధారణ పౌరులు చనిపోయారు. ఈ విషయాన్ని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. జెనిన్ శరణార్థి శిబిరంలో ఐదుగురు చనిపోగా...సెంట్రల్ వెస్ట్‌బ్యాంక్‌లో ఒకరు, ఇతర ప్రాంతాల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. అయితే కాల్పులను సమర్థించుకునేందుకు ఇజ్రాయిల్ వక్రభాష్యాలను తెరపైకి తీసుకొచ్చింది. ఇజ్రాయిల్‌కు చెందిన తండ్రీకొడుకులను కారుతో ఢీకొట్టి చంపిన కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు వెళ్లగా..అక్కడివారు తమపై దాడి చేయడంతో కాల్పులు జరిపినట్లు నెతన్యాహూ సైన్యం బుకాయిస్తోంది. ఈ ఘటనలో చనిపోయినవారంతా ఉగ్రవాదులేనని ప్రకటించింది.

హమాస్ సీనియర్ కమాండర్ మృతి

కాగా ఇజ్రాయిల్ జరిపిన మరో దాడిలో హమాస్ సీనియర్ కమాండర్ ఒకరు చనిపోయారు. ఈ విషయాన్ని హమాస్ కూడా ధ్రువీకరించింది. ఉత్తర గాజా ప్రాంతానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న అహ్మద్ అల్ ఘాందౌర్ అనే బ్రిగేడ్ కమాండర్ ఇజ్రాయిల్ దాడిలో మరణించినట్లు హమాస్ పేర్కొంది. అయితే ఆయన ఎప్పుడు, ఎక్కడ మరణించారనే వివరాలు మాత్రం వెల్లడించలేదు.